Volume. X

No. 4

10th December, 1959
(Thursday)

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers.

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Nomination of Chairman to the Assurances Committee | ... | 135 |
| Announcement re: Change in Party position | ... | 135—136 |
| Business of the House | ... | 136 |
| Papers laid on the Table of the House | ... | 137 |
| The Annual Reports and Accounts on the working and affairs of the Praga Tools Corporation and the Aduit Report etc., for the periods 1-1-1956 to 31-12-1956 and 1-1-57 to 30-6-1958. | | |
| The Annual Report and Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 1958-59. | | |
| The Annual Report and Accounts of the Nizam Sugar Factory Ltd., for the years 1956-57 and 1957-58. | | |
| Government Bills | | |
| The Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Bill, 1959 —Passed | ... | 138—162 |
| The Andhra Pradesh Public Libraries Bill, 1959 —Discussion not concluded | ... | 163—193 |

NOTE: * at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

*[Part II–Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT

---

*Twenty-second day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Thursday, the 10th December, 1959*

The House met at Nine of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

## QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### NOMINATION OF CHAIRMAN TO THE ASSURANCES COMMITTEE

మిస్టర్ స్పీకర్ . ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ యొక్క Assurances Committee కి ఇదివరకు శ్రీ కె విజయభాస్కర రెడ్డి గారిని నేను Chairman గా nominate చేశాను. వారు ఏ కారణంచేతనో గాని ఉండనని resignation పంపించారు. ఇప్పుడు శ్రీ పి. ఏ. నరసింహారావుగారిని Assurances Committee కి చైర్మన్‌గా nominate చేస్తున్నాను. శ్రీ విజయభాస్కర రెడ్డిగారు member గా continue అవుతారు.

### ANNOUNCEMENT

*re : Change in party position*

*Mr. Speaker*: I have received a letter from Sri P. Narsing Rao. I shall read it out:

"The Socialist Democratic Party Convention in its meeting held on 8th and 9th of this month unanimously decided to dissolve and join the Congress. In view of this decision all members of the Assembly belonging to S. D. P. have also joined the Congress Legislature Party.

Besides S. D. P. Members, Sri B. Ratnasabhapathy and Sri G. Ramulu of Socialist Party have also joined the Congress Legislature Party along with us.

Hence I request your honour to kindly allot the seats in the Congress Block in the Assembly."

The names of members who have joined the Congress are :

1. Sri P. Narsing Rao
2. Sri M. Satyanarayana Raju
3. Sri B. Sriramamurthy
4. Sri K. V. S. Padmanabha Raju
5. Sri B. Adinarayana
6. Sri G. Suryanarayana
7. Sri C. V. Somayajulu
8. Sri Eruku Naidu
9. Sri Ramu Naidu
10. Sri Sanyasi Naidu
11. Sri B Ratna Sabhapathi
12. Sri G. Ramulu

ప్రతివారి దగ్గర నుంచి నాకు ఒక application రావలసియున్నది. విడిగా అప్లికేషనులు సాధ్యమైనంత త్వరలో నాకు పంపించవలెను. ఇప్పుడు దాదాపు 'crossing of the floor' జరిగినట్లే. విడివిడిగా శనివారంలోపల నాకు అప్లికేషనులు ఇచ్చినట్లయితే seats arrange చేయిస్తాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : అధ్యక్షా, విశాఖపట్టణంలో జరిగిన Police firing గురించి నేను ఒక adjournment motion ఇచ్చాను. అది ఎప్పుడు వస్తుందో...

మిస్టర్ స్పీకర్ : Department కు పంపించారు. సమాచారం రాగానే వస్తుంది. రెండు మూడు రోజులలో వస్తుంది.

శ్రీ జి. లచ్చన్న : తమరు take up చేసినప్పుడు నేను లేకపోతే అది పోతుందేమోనని నా ఆతృత.

మిస్టర్ స్పీకర్ : మీరు ఉండాలి. మీరు, మంత్రిగారు ఇద్దరూ ఉండాలి కదా !

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

*(1) The Annual Reports and Accounts on the working and Affairs of the Praga Tools Corporation and the Audit Report etc., for the periods* 1-1-1956 *to* 31-12-1956 *and* 1-1-1957 *to* 30-6-1958.

*(2) The Annual Report and Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year* 1958-59.

*(3) The Annual Report and Accounts of the Nizam Sugar Factory Ltd., for the years* 1956-57 *and* 1957-58.

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy)*: Sir, I lay on the Table the Annual Reports and Accounts* on the working and affairs of the Praga Tools Corporation Ltd., and the Audit Report and the comments upon or supplement to the Audit Report made by the Comptroller and Auditor General of India thereto for the periods from 1-1-1956 - 31-12-1956 and 1-1-1957-30-6-1958 respectively in compliance with section 639 (2) of Companies Act, 1956.

I lay on the Table under section 38 (3) of the State Financial Corporation Act 1951, 13 copies of the Annual Report and Accounts** of the Andhra Pradesh State Financial Corporation for the year 1958-59.

I lay on the Table under Section 639 (2) of the Indian Companies Act, 1956, a copy of the Annual Report and Accounts*** of the Nizam Sugar Factory Ltd., for the years 1956-57 and 1957-58.

*Mr. Speaker*: Papers laid on the Table of the House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా, ఇప్పుడు Table మీద పెట్టినవాటి కాపీలు లైబ్రరీలో ఉంచామన్నారు. లైబ్రరీలో copies available గా లేవు.

*Mr. Speaker*: 13 copies have been placed in the library.

* Copies placed in the library.

** Copies placed in the library.

*** Copies placed in the library.

## GOVERNMENT BILLS

### *The Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Bill, 1959*

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా! ఈ బిల్లు యొక్క పరిమితి ఎంతైనా ఉన్నది. ఆంధ్రలో ఈ విషయమై ఒక చట్టంలేదు రూల్సు ద్వారానే ఈ వ్యవహారం అంతా జరుగుతోంది. హైదరాబాదు రాష్ట్రంలో మాత్రం ఇందుకై ఒక ప్రత్యేకచట్టం చేశారు. ఈ బిల్లును తయారుచేసేటప్పుడు హైదరాబాదులో ప్యాసుకాబడి, తెలంగాణాలో అసలులో ఉంటున్న చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తారో లేదో అనే అనుమానం కలుగుతున్నది. క్లాజు 11 లో మాత్రం పాత చట్టాలన్నీ repeal అయిపోయాయని, వాటిపని అయి పోయిందని తెలియచేశారు. అయితే body of the Bill లో ప్రధానమైన విషయాల నేమైనా క్రోడీకరించారా అంటే అదికూడా జరుగలేదు ప్రభుత్వం వారు తీసుకువచ్చిన రూపంలోనే ఈ బిల్లును ప్యాసుచేయడం సరియైన విషయం కాదు. హైదరాబాదు చట్టంలో ఉంటూ వచ్చిన ముఖ్యమైన విషయాలను ఇందులోకూడా పొందుపరిస్తేనేకాని సమగ్రమైన రూపం రాదని ముఖ్య మంత్రి గారికి తెలియజేస్తున్నాను. Disciplinary actions ఏ విధంగా నడుస్తున్నదీ మనం చూస్తూనే ఉన్నాము. Grave misconduct, corruption మొదలైన ఆరోపణలు వచ్చినపుడు ట్రిబ్యునల్ కు పంపుతారు. ఆంధ్ర రాష్ట్రంలో మాకు ఉన్న అనుభవంకూడా కొంత చెబుతాను. కర్నూలునుంచి ప్రభుత్వం నడు స్తూండే రోజులలో గవర్నమెంటు ప్రెస్ సూపరింటెండెంటుపై corruption మొదలైన్న అనేక ఆరోపణలుచేస్తూ శాసన సభలోని అన్ని పార్టీలకు చెందిన సభ్యులు మహజరు రూపంలో ఒక చార్జిషీటును తయారుచేసి ఇవ్వడం జరిగింది. ఏమి విచారణ జరిగిందో, ఏమి పరిశీలన చేశారో తెలియదుకాని ఆయననే గవర్నమెంటు ప్రెస్సుకు జాయింటు డైరెక్టరుగా ప్రమోటు చేశారు. అన్ని పార్టీలకు చెందిన సభ్యులు వివరాలతో కూడిన రిపోర్టు ఇచ్చినప్పటికి ఈ విష యమై ట్రిబ్యునల్ కు పంపిన తరువాత ఏ కారణాలచేత ప్రభుత్వం ఎట్టి నిర్ణయం తీసుకున్నదో తెలియదుకాని ఆయనే ఈరోజున జాయింటు డైరెక్టరుగా ప్రమోటు కావడం అందరికి తెలిసిన విషయం. అనేకమంది ఉద్యోగులపై corruption charges వచ్చాయి. అవన్నీ రుజువుకానేలేదా? ప్రభుత్వం ఎందుకు పరిశీలనలోనికి తీసుకోలేదో సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

*శ్రీ యన్. పంజీవరెడ్డి: ఏమిటేమిటో చెబుతున్నారు. నాకు అర్థమయే టట్లు చెబితే మంచిది. అర్థం, అర్థంచెప్పి ప్రయోజనమేమి? చెప్పేది పూర్తిగా చెప్పండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : పూ_ర్తిగానే చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఎవరితోనో మాట్లాడుతున్నట్లున్నారు. లేక, వారు ఈ మధ్య అర్థం చేసుకునేందుకు దూరంగా ఉంటున్నారేమో. కర్నూలులో గవర్నమెంటు ప్రెస్సు సూపరింటెండెంటు మీద అన్ని పార్టీలకు చెందినవారు charge-sheet తెచ్చి ప్రభుత్వానికి present చేశారు. దానిని విచారణ చేయడానికి ట్రిబ్యునల్ కు పంపారు. అక్కడ ఏమి విచారణ జరిగిందో ఏమో కాని...

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అదికూడా తెలుసుకోకుండా ఈ రకంగా allegations చేస్తే ఎట్లా ? ట్రిబ్యునల్ కు పంపడం జరిగింది. వారు విచారణచేయడం జరిగింది. ఆయన నిర్దోషి అని చెప్పడం జరిగింది. నిర్దోషి అని చెప్పిన తరువాత ఉరితీసే అధికారం ఈ ప్రభుత్వానికిలేదు. అక్కడ ఏవో రాళ్ళు వేశాము; తగులలేదు. ఇక్కడ మరల విసురుదామనుకుంటే ఎట్లా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : రాళ్ళు విసిరే కార్యక్రమం కొంతమంది తీసుకుంటున్నారు. అందులో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకం అటువంటి కార్యక్రమం తీసుకుంటున్నారని నాకు తెలుసును. మాది రాళ్ళువిసిరే కార్యక్రమం మాత్రం కాదు. యదార్థమైన విషయాలను మాత్రమే చెబుతున్నాను. The Tribunal's decision is not final. The Government has got a right to interfere.

శ్రీ యన్. సంజీవరెడ్డి : ప్రభుత్వానికి ఉన్న ఆ right ను తీసివేయాలని ఆయన సవరణ ఇచ్చారు. ఈ విషయంలో మాత్రమే ఆ right ను ఉపయోగించమంటారా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ప్రభుత్వం constitute చేసే Tribunals లో ఉండే బలహీనతను నేను చెబుతున్నాను. Tribunal నిర్దోషి అని రుజువు అయినట్లు చెప్పినా,

*Mr. Speaker :* I do not allow you to go on with that case. General గా చెప్పండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : General గా చెబితే particular గా చెప్పాలంటారు. Particular గా ఇపుడు చెబితే general గా చెప్పాలని అంటారే ?

మిస్టర్ స్పీకర్ : Particular గా చెప్పమని ఎవరు అన్నారు ? బిల్లు మీద మాట్లాడేటపుడు general గా చెప్పవలసిందే కాని individual cases

తీసుకుని, ఊరికే casual గా mention చేస్తే చేయవలసిందే తప్ప, అంతకు మించిపోకూడదు. I rule it as out of order. మరొక పాయింటులోనికి వెళ్లండి.

*Sri Pillalamarri Venkateswarlu :* I have accepted your ruling మీ రూలింగుకు వ్యతిరేకంగా పోయే అభిప్రాయంలేదు.

మిస్టర్ స్పీకర్: పోతే లాభంలేదు. అది నాకూ తెలుసు, మీకూ తెలుసు. You are helping me ; you are co-operating with me. At the same time, there is no use of going against my ruling.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: General గా చెబుతుంటే వివరాలు చెప్పమని ముఖ్య మంత్రిగారు సవాలు చేశారు.

మిస్టర్ స్పీకర్ : ఏది చెప్పడానికైనా కొంచెం అర్థం ఉండాలి, మరొక పాయింటులోనికి వెళ్ళండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ట్రిబ్యునల్సును సరియైన వ్యక్తులతో constitute చేయవలసిన అవసరం ఉంది. ఆంధ్ర ప్రాంతంలో ఈ ట్రిబ్యునల్సు ఒక చట్ట ప్రకారం constitute కాబడడంలేదు. రూల్సు ప్రకారం constitute చేస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఇదివరకు హైదరాబాదు ప్రభుత్వం ప్యాసుచేసిన ఒకచట్టం ప్రకారం constitute చేస్తున్నారు. హైదరాబాదు చట్టాన్ని పరిశీలన చేయాలని కోరుతున్నాను. అందులో ఖచ్చితంగా మూడు సంవత్సరాలు జిల్లా జడ్జీగా అనుభవం ఉన్నవారినే నియమించాలని ఉన్నది. అంతమాత్రం చేతనే, ఆ విధంగా నియమించబడిన above board అని సర్టిఫై చేయగలమా అనే ప్రశ్నను లేవదీయవచ్చును. మూడు సంవత్సరములు జిల్లా జడ్జిగా పనిచేసిన తరువాత కొంత అనుభవం ఉంటుంది. అతనిని గురించి ప్రభుత్వానికికూడా రిపోర్టులు వస్తాయి. వాటిని ఆధారంగా చేసుకుని genuine people ను ట్రిబ్యునల్ గా constitute చేయాలేకాని ఎవరినిపడితే వారిని నియమించడంవల్ల ఈ ట్రిబ్యునల్సు నిరుపయోగకరంగా తయారవుతాయి. "To the status of a District Judge" ఆ స్టేటస్ ఉన్న వారిని ట్రిబ్యునల్సులో నియమించాలనికూడా బిల్లులో ఉంది. 'His appointment shall be made by the Government' అని అన్నారు. ఈ విషయం కొంచెం dubious గా ఉంది. 'To the status of a District Judge' అంటే జిల్లా జడ్జిగా అప్పాయింట్ అయే అర్హత ఉన్నవారని అర్థమా, లేక జిల్లా జడ్జిగా అప్పాయింటై ఉన్నవారని అర్థమా. ఈ విషయాన్ని clarify చేయవలసిన

అవసరం ఉంది. జిల్లా జడ్జిగా నియామకమై కొంతకాలం పనిచేసిన తరువాత వారినిగూర్చి ప్రభుత్వానికి ఒక అభిప్రాయం ఏర్పడిన తరువాత వారితోనే ట్రిబ్యునల్సును ఏర్పాటు చేసుకోవలసి ఉంది. హైదరాబాదు చట్టంలో ఒక సెక్షన్ ఉంది. దానిని పరిశీలన చేయవలసి ఉంది. దానినే క్రొత్త క్లాజుగా పెట్టాలని నా సవరణలో సూచించాను.

Add the following as clause 7 and re-number the existing clauses:

"If a case referred to the Tribunal under section 4 involves an allegation of misconduct in the nature of corruption evidence may be tendered to prove that the accused, public servant or any other person on his behalf is in possession of pecuniary resources or property disproportionate to his known resources of income for which he cannot satisfactorily account and upon such proof the Tribunal shall presume unless the contrary is proved that the accused person is guilty of his conduct."

ఈ క్లాజును ఉంచాలని ప్రత్యేకంగా సూచిస్తున్నాను. ప్రతిపక్షం వాళ్ళు విసిరే కార్యక్రమం ఇది కాదు. మేము స్వంతంగా చేస్తున్నదికాదు. ఇదివరకు హైదరాబాదు చట్టంలో ఉన్నదే. అనాడందరూ ఆలోచించి పెట్టినదే. దీనివల్ల advantage ఉంది. ఇంతకుపూర్వం నేను చెప్పిన కేసు ఉంది. అతని ఆస్థి disproportionate to his income పెరిగిందా; ఎన్ని కార్లున్నాయి; ఎన్ని ఇండ్లు కట్టాడు - ఇవన్నీ *prima facie* గా విచారించవచ్చును. సక్రమమైన ఇతర కారణాల వల్ల అవి ఏర్పడినట్లు సాక్ష్యం adduce చేయకపోతే అతడు guilty అని చెప్పవచ్చును. తప్పుచేసిన ఉద్యోగులపై తక్షణం చర్యతీసుకోవడానికి అవకాశముంటుంది. ప్రాసీజరు విషయమై కొంత మార్గాన్ని సుగమంచేసిన వారమవుతాము. ఈ బిల్లు అవసరం ఉన్నదనే నా అభిప్రాయం. కాని నేను సూచించిన సవరణ ఆమోదిస్తేనే purpose serve అవుతుందని నేను మనవి చేస్తున్నాను. అంతేకాని ఏవో ట్రిబ్యునల్సును constitute చేస్తున్నాము వారు ఏవో తీర్పులను ఇస్తున్నారు. మా ఇష్టానిష్టాలను బట్టి acecpt చేస్తుంటాము అనే పద్ధతిలో ప్రయోజనంలేదు. ట్రిబ్యునలు తీర్పు ఇచ్చినా interfere కావాలని ఒకప్రక్క చెబుతున్నానని మరొకప్రక్క ప్రభుత్వం interfere అయ్యే హక్కును తీసివేయాలని సవరణను ఇచ్చానని ముఖ్యమంత్రిగారు నన్ను corner చేయడానికి ప్రయత్నించారు. ప్రభుత్వం interfere అయ్యే హక్కు ఉంది కనుక ట్రిబ్యునలు నుంచి తప్పుడుతీర్పు వచ్చిందికనుక interfere కావాలనికోరాను. నా సవరణ ప్రకారం హైకోర్టుకు అప్పీలు ఉంటుంది. అది రెండు విధాలుగా ఉప

యోగంగా ఉంటుంది. ఎక్కువ సాక్ష్యం, ఎక్కువ వాదం ఉన్నపుడు ప్రభుత్వమే హైకోర్టువరకు పోయి ఉద్యోగిని శిక్షించడానికి అవకాశంఉంది. తనకు అన్యాయం జరిగిందనుకునే ఉద్యోగి కూడా అప్పీలుకు వెళ్ళవచ్చును Judicial body కి వదులుతున్నామేకాని నష్టంఏమీ లేదు. దీనిని అంగీకరించాలని కోరుతున్నాను.

*Mr. Speaker*: Mr. Rajeswara Rao's amendments are received too late. So I reject them.

*శ్రీ మల్లిపూడి రాజేశ్వరరావు (దివి-రిజర్వుడ్): అధ్యక్షా, ప్రభుత్వోద్యోగుల మీద వచ్చిన allegations ను విచారణచేయడం కోసం యిప్పటికైనా చట్టం తీసుకునివచ్చినందుకు ప్రభుత్వాన్ని తప్పకుండా అభినందించవలసిన అవసరముంది. ఇంతవరకు చట్టం లేకుండానే ప్రభుత్వం ఎప్పటికప్పుడు frame చేసిన rules క్రిందనే యిటువంటి enquiries జరపడం ఏ అధికారమును అనుసరించి చేస్తున్నారో మాకు సరిగ్గా అర్థంకాకపోవడం జరుగుతూ బహుశః Government of India Act 1935 క్రింద తమకు ఉన్న ప్రత్యేక అధికారాలను పురస్కరించుకొని గాని తదుపరి Constitution of India లోని Article 309 లో సంక్రమించిన అధికారాన్ని పురస్కరించుకొని గాని ప్రభుత్వము యింతవరకు యీ వ్యవహారాన్ని నడుపుతుందేమోనని భావిస్తున్నాను. ఏమైనా యీ సందర్భంలో ఒకటి నేను ప్రభుత్వానికి మనవిచేయదలచుకొన్నాను. ప్రజాస్వామ్య సూత్రాలపై రూపొందింపబడిన మన constitution ప్రకారం మంత్రివర్గంలో తీసుకునే ఏ చర్యగాని, ఉపక్రమించే ఏ కార్యక్రమం గాని శాసనసభ ఆమోదాన్ని పొందాలి అనే సిద్ధాంతానికి కట్టుబడివున్నాము. అందుచేతనే Article 309 లో ప్రభుత్వోద్యోగుల service conditions కి సంబంధించినంతవరకు ప్రభుత్వము ప్రత్యేకంగా ఒక చట్టాన్ని తీసుకురావాలని స్పష్టముగా నిర్దేశింపబడిఉంది. కాని రాజ్యాంగము అమలులోకి వచ్చి యిప్పటికి దాదాపు పది సంవత్సరాలు అయినప్పటికీ కూడా Article 309 ని పురస్కరించుకుని ప్రభుత్వోద్యోగుల service conditions ను regularize చేయడానికి ఒక చట్టాన్ని తీసుకురావడానికి ఆలోచించకపోవడం శోచనీయము. ఈ అంశం పదేపదే శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఒకటి రెండు సందర్భములలో దానికి సమాధానం చెప్పారు, "మేము చట్టం తీసుకురాక పోయినా కొన్ని rules ను frame చేస్తున్నాము. ఆ rules ను అనుసరించే మేము చర్యలు తీసుకుంటున్నాము. కాని arbitrary గా ఏ పని చేయడము లేదు" అని చెప్పారు. కాని ప్రభుత్వము appointments విషయములో గాని promotions విషయములో గాని తీసుకున్న ఎన్నో చర్యలు arbitrary గా ఉన్నవో లేవో తెలుసుకోవాలంటే గత శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్ట

బడిన పబ్లిక్ సర్వీసు కమిషను యిచ్చిన రిపోర్టును మనము పరిశీలించినప్పుడే సభ్యులంతా ఆ విషయంపై తమ అభిప్రాయములను వెలిబుచ్చారు. ప్రభుత్వము కావాలనుకున్నప్పుడు ఒక రకమైన రూల్సు pass చేయటను, మళ్లా ఇంకో రకముగా కావాలనుకున్నప్పుడు మార్పడము జరిగిపోతున్నదని సర్వీసు కమీషనువారే అన్నారు. అందుచేత నేను ఈ సందర్భములో ప్రభుత్వానికి ఒక మనవి చేయదలచుకున్నాను. ఉద్యోగస్థుల మీద వచ్చే allegations ను enquiry జరపడం కోసం ఏవిధముగా చట్టమును తీసుకువచ్చారో రాజ్యాంగములో నిర్దేశించిన మేరకు వారి service conditions కూడా regularize చేయుట కొరకు కూడా ఒక చట్టాన్ని రూపొందించి సాధ్యమైనంత త్వరలో శాసనసభ ముందు పెట్టాలని యీ సందర్భములో నేను సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వము appointments విషయంలోగాని promotions విషయములోగాని చేసిన orders statutory force గల రూల్సు ప్రకారంగానే జరిగినవని అక్రమంగా arbitrary గా జరగటంలేదని ముఖ్యమంత్రిగారు చెప్పినదానితో ఏకీభవించలేకపోతున్నాను. ఈమధ్య హైకోర్టులో His Lordship Justice శేషాచలపతిగారు యిచ్చిన తీర్పును యీ సందర్భములో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అమలాపురం హెడ్ మాష్టరుగారు promotions విషయములో ప్రభుత్వమువారు యిచ్చిన ఉత్తరువును సవాలుచేస్తూ writ వేశారు. ప్రభుత్వమువారు appointments విషయములోగాని promotions విషయములోగాని ప్రభుత్వోద్యోగులకు వేసిన ఆర్డర్లు అన్నీ కూడా administrative orders మాత్రమేననీ వీటికి statutory force లేదనీ Court of law లో enfcible కావనీ వారు స్పష్టముగా ruling యిచ్చారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ బిల్లును తీసుకుని వచ్చినందుకు ప్రభుత్వమును అభినందిస్తున్నాను. ఇదే పద్ధతిలో ప్రభుత్వోద్యోగుల service conditions ను rgularize చేయడము కోసము వారికి service కు Security ఉండడంకోసం ఉద్యోగుల transfer విషయంలో promotions విషయంలో ప్రభుత్వము యేమి చేస్తున్నదో అజమాయిషీ చేయడముకోసము సలహాలు యివ్వడముకోసము శాసనసభకు అధికారము ఉండే విధముగా చట్టమును త్వరలో తీసుకువస్తారని ప్రత్యేకముగా యీసందర్భములో విజ్ఞప్తిచేస్తున్నాను.

ఈ బిల్లుకు సంబంధించినంతవరకు ఒకటిరెండు విషయాలు ప్రభుత్వ దృష్టికి తేవలసిన అవసరముందని భావిస్తున్నాను. clause 4 లో ఏఏ allegations ను Tribunal కు refer చేయాలో ప్రభుత్వమే prescribe చేస్తుంది అని బిల్లులోవుంది. ఏ ప్రత్యేకమైన నేరాలను గురించి అయినా allegations వస్తే enquiry జరగాలి అనే విషయాన్ని prescribe చేస్తారా

లేకపోతే మాకు వచ్చిన allegations ఇవి విచారించి వాటిలో prima facie గా వీటిలో truth ఉందని విచారించతగినవని అనే విషయాలను prescribe చేస్తారా ఆ సంగతి స్పష్టంగా కనబడడంలేదు. అదే మరొకసారి చెబుతున్నాను.

"The Government shall refer to the Tribunal for enquiry such cases as may be prescribed" అని ఉంది.

ఏయే నేరాలకు సంబంధించి వచ్చిన allegations ను విచారణ జరపాలో prescribe చేస్తారా? లేక frivolous allegations వస్తాయికాబట్టి అది సత్యమని సహేతుకమని ప్రభుత్వమువారు భావించిన ఆరోపణలను ట్రిబ్యునలుకు పంపాలని rules prescribe చేస్తారా అనేది అసందిగ్ధముగా ఉంది. అందుచేత నేను ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. ప్రభుత్వానికి ఎన్నోరకాల allegations ఎప్పటికప్పుడు వస్తూఉంటాయి. వచ్చిన allegations ను ఒక పర్యాయం preliminary enquiry చేసి prima facie case ఉందని ప్రభుత్వమువారు భావించితే అట్టి కేసులను Tribunal కు enquiry నిమిత్తము పంపిస్తే బాగుంటుంది. ఆ విధముగా యీ క్లాజును సవరిస్తే బాగుంటుందేమో ముఖ్యమంత్రిగారు ఒకసారి పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఆ భాగానికి నేను యీ విధముగా సవరణను సూచిస్తున్నాను.

"The Government shall refer to the Tribunal for enquiry and report such allegations of misconduct on the part of Government Servants which in the opinion of the Government are prima facie true."

ప్రభుత్వమువారిదగ్గరకు వచ్చే అన్ని allegations ను as it is గా ట్రిబ్యునల్ కు పంపడము కాకుండా ఫలానా allegations మాత్రమే పంపాలని నిర్దేశించాలి. ప్రభుత్వమువారిదగ్గరకు వచ్చిన allegations లో సహేతుకము లని preliminary enquiry లో తేలిన allegations నే refer చేసేటట్లు Clause 4 ని amend చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను

Clause 7 లో Tribunal enquiry చేసేటప్పుడు ఏ ఏ penalties వారికి వేయడము సబబు అనే విషయాన్ని గవర్నమెంటుకు రిపోర్టు చేయాలని ఉన్నది. ఈ సందర్భములో కూడా ప్రభుత్వానికి ఒక సూచన చేయదలచు కున్నాను. ట్రిబ్యునలు దృష్టిలో ఏది సబబు అనుకుంటే ఆ penalty మట్టుకే ప్రభుత్వమువారికి recommend చేయవచ్చునని ఆ క్లాజులో ఉన్నట్లు కనబడు తుంది. ఆవిధముగా కాకుండా ఫలానా నేరానికి ఫలానారకమైన శిక్ష అని, అది డిస్మిసలో సస్పెన్షనో, ఇంక్రిమెంటును ఆపుదల చేయడమో కానివ్వండి

**gravity of the offence** ని బట్టి **penalty** నిర్దేశించితే, ఆ నిర్దేశించిన **penalty** లలో ఏదో ఒకదానిని ట్రిబ్యునలు **recommend** చేయవచ్చునని క్లాజును సవరిస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. లేకపోతే **Tribunal** ఏవిధమైన **penalty** విషయము సూచన చేయకపోతే ప్రభుత్వం ఏవిధముగా శిక్ష వేస్తారు అనేది సందిగ్ధముగా ఉంది. అందుకోసము ప్రభుత్వానికి యీ సూచన యిస్తున్నాను.

**On the conclusion of enquiry, the Tribunal shall report its findings to the Government and where it finds that the Government servant concerned has been guilty of misconduct, shall recommend any of the penalties as may be prescribed on such Government Servant.**

అందుచేత ప్రభుత్వమువారు నిర్దేశించిన **penalties** లో ఏదయినా **Tribunal recommend** చేయవచ్చునని యీ క్లాజుని సవరించాలని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

తరువాత "ట్రిబ్యునలువారి విచారణ జరిగినతరువాత వారి **recommendations** అన్నిటిని గవర్నమెంటుకి పంపిస్తారు; గవర్నమెంటువారు ఆ రిపోర్టుని వారు **prescribe** చేసిన **manner** లో **consider** చేసి ఆ ప్రభుత్వోద్యోగులకు ఉచితమనితోచిన **punishment** యిస్తారు" అని ఉంది. ఈ **report** ను ఏవిధంగా **consider** చేయాలి అనే **procedure** ను **rules** లో **prescribe** చేస్తామన్నారు. దానికి అభ్యంతరం లేదుకాని ట్రిబ్యునల్ వారు చేసే **recommendations** అనేక సందర్భాల్లో ప్రభుత్వోద్యోగులకు వ్యతిరేకంగా ఉంటాయి. అలా వ్యతిరేకంగా ఉన్న సందర్భములో ప్రభుత్వమువారు **final action** తీసుకునేముందు ఉద్యోగికి తన **case** ను **represent** చేసుకోవడానికి **reasonable opportunity** యివ్వాలనిమాత్రం నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. "మేము ఏవిధముగా దీనిని **consider** చేయాలి ?" అనే దానిని **procedure** లో **prescribe** చేసుకుంటాం, అప్పుడే **show-cause notice** యిస్తాము" అని చెప్పవచ్చు. **Show cause notice** యిచ్చే **provision** ఉంది. లేకపోలేదు. ఉందని నాకు తెలుసు, ఆ విధముగా కాకుండా ప్రత్యక్షంగా ప్రభుత్వం **prescribe** చేసిన మంత్రులో సెక్రటరీయో ఎవరో దీనిని **consider** చేయవలసిన అవసరం ఉంది. అటువంటప్పుడు ఆ **case final** గా **dispose** అయ్యేముందు తన **case** ను **represent** చేసుకునే అవకాశము ఉద్యోగికి కల్పించాలని సూచన చేస్తున్నాను. **Clause (8)** కి ఒక **Proviso** కలిపి నట్లయితే బాగుంటుంది.

The Government shall consider the Report of the Tribunal in the prescribed manner and pass such orders thereon as they think fit provided the Government servant who would be affected by the recommendation of the Tribunal shall be given a reasonable opportunity of being heard.

ఒకతనికి Tribunal శిక్షను recommend చేస్తుందనుకోండి. ట్రిబ్యునల్ చర్య అతనికి న్యాయము జరగలేదని అతను భావించే సందర్భములో ప్రభుత్వానికి స్వయముగా represent చేసుకొనే అవకాశము అతనికి కల్పించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అందుచేత "The Government shall consider and pass such orders thereon as it thinks fit." అని వుంటే సరిపోతుందని సూచిస్తున్నాను.

ఇంకొక సూచనకూడా చేస్తున్నాను. ప్రభుత్వంవారు pass చేసే ఏ order మీదనైనాగాని, decision మీదనైనాగాని aggrieved party, High Court కు appeal కు వెళ్ళే అవకాశము కల్పించాలని కోరుచున్నాను. ప్రస్తుతం ఇక్కడ Enquiry జరిపేన Judicial officers వారు recommend చేసే decision ను ప్రభుత్వము accept చేస్తుందనే భావించవచ్చును. అటు వంటప్పుడు Tribunal decision మీదే High Court కి వెళ్ళుతున్నట్లు, భావించబడుతుంది. ఇక్కడ బ్రహ్మానందరెడ్డిగారు లేరు. ప్రతి దానికి writ కు వెళ్ళే అవకాశముందని వారు చెపుతూవుంటారు. నిజమే అట్టి అవకాశము లేకపోలేదు. కాని writ కు appeal కు వ్యత్యాసము వుందని వారికి తెలియక పోలేదు. అందుచేత ప్రత్యేకముగా statutory right of appeal aggrieved party కి యిచ్చిన చాల బాగుంటుందని అభిప్రాయ పడుతున్నాను.

*Mr. Speaker*: Writ deals with observance of law and facts also.

శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావు : అంతే కాకుండ court fees difficulty కూడ వుంది. అందుచేత right of appeal కు, aggrieved party కి Tribunal వారి recommendations ప్రభుత్వం accept చేయకపోతే— యిబ్బంది లేదనుకోండి. ఒకవేళ అతను aggrieved party కావాలనుకుంటేనే వెళ్ళేందుకు కోర్టుకు అవకాశ మివ్వాలనియు, దీనివలన ప్రభుత్వానికి నష్టమేమీ లేదనియు ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి సూచనగా యిలా తెలియచేస్తున్నాను.

"Any Government servant aggrieved by a decision of the Government under sub-section (1) may within 30 days from the date of the communication of the said decision to him appeal to the High Court."

ఈ విషయాన్ని వారు consider చేస్తారని అనుకొంటున్నాను. Tribunal లో Judicial officers ను appoint చేసేటప్పుడు వారు ఏయే నేరాలను విచారించి ఏ విధముగా punishments యివ్వాలో నిర్దేంచుతూవున్నపుడు వా రిచ్చిన decision ను గవర్నమెంటు ఒప్పుకొనడము మంచిదేమోనని ఆలోచించాలని కోరుతున్నాను. కాని బిల్లు ప్రకారం ట్రిబ్యునల్ ఏమి pass చేసినప్పటికి, గవర్నమెంటుకు final గా orders pass చేసే అధికారముంది కనుక తమను ఆశ్రయించినవారికి తమకు కావాలని అనుకొన్నవారికి తన యిష్టమువచ్చినట్లు ప్రభుత్వం చేస్తున్నదనే లపోహకు తావులేకుండా చేయాలని నా కోరిక. కాన Judicial officer యిచ్చే decision ను ఒప్పుకొని, ఒకవేళ ఆ decision తనకు వ్యతిరేకముగా వుందని పార్టీ భావించినప్పుడు పార్టీలు తీర్పుకు అప్పీలుకు వెళ్లే అవకాశమివ్వాలని కోరుతూ, ఈ విషయాన్ని జాగ్రత్తగా మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ఈ బిల్లును తెచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. మిగతా service conditions ను కూడ regulate చేయాలి. Servicce conditions ను regulate చేసే చట్టం లేనంతకాలం గవర్నమెంటు సర్వెంట్సు తమ సర్వీసు కండిషనులు ఎప్పటికప్పుడు ఎలా వుంటాయో అని ఆందోళనలో వుంటూ వుంటారు. 'ఒక మంత్రిగారు వస్తే ఒకవిధముగా వుంటుంది, మరొక మంత్రిగారు వస్తే ఇంకొకమాదిరిగా వుంటుంది' అనే అపోహాలకు తావులేకుండా చేయాలి. "ఫలాని conditions ను satisfy చేస్తే ఫలాని promotion వస్తుందని తమకు అన్యాయం జరిగితే civil court కు వెళ్తే అధికారము మాకు వుందనే" confidence ప్రభుత్వోద్యోగులకు create అయ్యే శాసనము త్వరలో తీసుకొనిరావాలని సూచిస్తున్నాను. అటువంటి శాసనము తీసుకొని రావడానికి constitution లో provision వుందా లేదా అనే సంశయానికి తావులేదు. అటువంటి శాసనము తీసుకొనిరావాలని 309 వ ఆర్టికల్ లో నిర్దేశించబడింది. ఒక్కొక్క డిపార్టుమెంటుకు ఒక్కొక్క విధంగా rules pass చేస్తున్నారు. ఆ rules ను ఏ Act క్రింద frame చేయలేదు కనుక వాటిని question చేయడానికి గాని, దానిమీద మా అభిప్రాయము తెలపడానికి గాని, మా కవకాశములేదు కాన అటువంటి చట్ట మేదైన broad principles తో ఈ శాసనసభ ముందుకు తీసుకొనివచ్చి rules ను frame చేస్తే బాగుంటుంది. అప్పుడు మా అభిప్రాయాలు తెలియచేయడానికి వీలుగా వుంటుంది. ప్రభుత్వో

ద్యోగులకు వారి సర్వీసుల విషయములో security రావడము జరుగుతుంది. వారు ప్రభుత్వములో సన్నిహితముగా వ్యవహరించడానికి వీలుగా వుంటుంది కాబట్టి ఈ అవకాశాన్ని పురస్కరించుకొని Art. 309 క్రింద contemplate చేయబడిన బిల్లును త్వరలోనే తీసుకొనిరావడానికి ప్రభుత్వ ప్రయత్నమును ఆశిస్తూ ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని గురించి మరొకమారు జాగ్రత్తగా consider చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి: అధ్యక్షా, ఇంత details లోనికి పోయివుండవలసినపని లేదు. వారిచ్చిన amendments పైన ఒకతూరే ఉపన్యాసమిచ్చేవారు కనుక amendments వచ్చినపుడు దీర్ఘ ఉపన్యాసము చెయ్యరుకదా అని ఆశిస్తున్నాను. Amendments వచ్చినపుడు సమాధానము చెప్పవచ్చును. ఇది first reading. అంటే introduce చేయడానికి permission ఇస్తున్నారు. ఈ బిల్లు మంచిదని వెంకటేశ్వర్లుగారు చెప్తున్నారు. రాజేశ్వరరావుగారు చెప్తున్నారు. క్లాజువారీ చర్చ జరిగినపుడు, వారు రైజ్‌చేసిన పాయింట్లకు సమాధానము చెప్పడానికి వీలు అవుతుంది. ఇప్పుడు ఒకమారు సమాధానము చెప్పడము, మరల క్లాజువారీగా చర్చ జరిగినపుడు మరల సమాధానము చెప్పడము దేనికి. ఈ బిల్లును introduce చేసినందు కభినందించారు. సంతోషమే. క్లాజువారీగా చర్చకు తీసుకొనవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

*Mr. Speaker* : The question is:

"That the (Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Bill, 1959 be read a first time·

The motion was adopted.

*Sri N. Sanjeeva Reddy*: Sir, I beg to move:

"That the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Bill, 1959 be read a second time.

*Mr. Speaker*: The question is:

"That the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Bill, 1959 be read a second time."

The motion was adopted.

*Mr. Speaker*: The question is:

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

## Clause 3

**Sri Pillalamarri Venkateswarlu*: Sir, I beg to move:

"For sub-clause (3) of Clause 3, substitute the following: 'Every member of a Tribunal shall be a Judicial Officer who has been employed as a Sessions Judge in the territory of India for a period of not less than 3 years'."

*Mr. Speaker*: Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: దీనిలో 'status of the District Judge' అని ఉంది. నేను సూచించిన amendment హైదరాబాద్ యాక్టులో ఉన్నదే కాని నేను స్వంతముగా ఊహించి వ్రాసినది కాదు. Wording కూడ దానిలోనిదే. అందుచేత డిపార్టుమెంటుకు పోకుండా accept చేయవచ్చును. Tribunal Enquiry Act of Hyderabad, 1950 లో mention చేసివుంది. 3 సంవత్సరములు ఎందుకుండాలంటే గవర్నమెంటుకు కొన్ని reports వారి శక్తిసామర్థ్యాలగూర్చి వస్తాయి. Opposition చెప్పింది ఎందుకు వినాలి అనుకొంటే తప్ప, లేకపోతే దీనిని accept చేయడానికి అభ్యంతర ముండదని అనుకొంటున్నాను.

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఆయన చెప్పిన amendment ఒప్పుకొంటే 3 సంవత్సరములే కాదు. ఇంకా ఎక్కువ ఉండవచ్చు. 'A Judge in the territory of India' అనికూడ అన్నారు. ఏ రాష్ట్రము వారినైనా తీసుకొని రావాలని వారి ఉద్దేశము. మన State లో enquiry చేయడానికి ఇంకొక State నుంచి తీసుకొని రావడానికి మన కధికారము లేదు. గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారికి వ్రాయాలి. వారు ఆ State Government కు వ్రాయాలి. అది జరిగే పనేనా? ఇక్కడున్న జడ్జిని వేసి విచారణ జరిపిస్తేనే 10% కూడ ఉపయోగకరంగా చేయలేకపోతున్నాము. సాధారణముగా సీనియరు జుడిషియల్ ఆఫీసర్లను,రిటైరుకాబోయేవారిని అప్పాయింటుచేస్తున్నాము 'కి సంవత్సరములు 30 సంవత్సరముల జడ్జి' అని ఎక్కడ వుంది. ఒక అనుభవము గలిగిన జడ్జిని అప్పాయింటు చేసుకొనాలని పెట్టుకొన్నాము. క్రొత్తగా తీసుకొనివచ్చి Tribunalలో appoint చేసిన instance ఒకటైనా చెప్పగలరా? జడ్జిగా 10 సంవత్సరములు అనుభవము కావాలని లేక 15 సంవత్సరముల అనుభవము కావాలని restriction పెట్టడము అంత గౌరవ ప్రదముకాదు. యితర స్టేట్సునుంచి తెచ్చుకొనడము సాధ్యముకాదు. 'In any territoty of India' అని

యెందుకనాలి. మన రాష్ట్రములో సమర్థులైన జడ్జీలు ఉన్నారు. అనుభవము కలిగినవారున్నారు. ఇంతకు ముందునుంచి అటువంటివారినే అప్పాయింటు చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : 'Status of a District Judge' అనేకదా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : జిల్లాజడ్జి హోదా కలిగినవారు అన్నమాట. ఎవరు ఏమి వ్యాఖ్యానము చేసినాసరే. నాకేమీ ఆక్షేపణలేదు. వారిహోదా కలిగిన పెద్దమనిషి అన్నాము.

మిస్టర్ స్పీకర్ : ఆ పదవిలో వున్నవాడా ? Or one who is fit to be District judge ? ఇది గవర్నమెంటు క్లారిఫై చేయాలి. A lawyer is fit to be a District Judge ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : 'Fit to be District Judge' అని లేదు. జిల్లా జడ్జి హోదా కలిగినవారు అని వుంది.

*Sri Pillalamarri Venkateswarlu*: He need not be a District Judge.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : జిల్లా జడ్జికన్న 4 వేలు ఎక్కువగా సంపాదించే లాయరు వున్నాడనుకోండి. ఆయనకు జిల్లా జడ్జి స్టేటస్ ఎట్లా వస్తుంది.

He may be competent to be a High Court Judge. I am not prepared to define what it means. 'Status of a District Judge' is good enough. I think it may be accepted.

జిల్లా జడ్జి హోదా కలిగినవారు అని అన్నాము. అది చాలనుకుంటాను. I think that it may be accepted.

*Mr. Speaker*: Government have clearly given an assurance that they are going to appoint District Judges. That seems to be clear.

*Sri Pillalamarri Venkateswarlu :* I am not pressing my amendment.

The amendment was, by leave of the House, withdrawn.

*Mr. Speaker:* The question is:

"That Clause 3 do stand part of the Bill."

The motion was adopted.

Clause 3 was added to the Bill.

*Clause 4*

**Sri Mallepudi Rajeswara Rao:* "The Government shall refer to the Tribunal for inquiry and report, such cases as may be prescribed, of allegations of misconduct on the part of the Government servants."

అంటే ఫలానా allegation అయితేనే ట్రిబ్యునల్‌కు పంపాలని గవర్నమెంటు అభిప్రాయమా? Prescribe చేసిన నేరంఅయితే, ఆ allegation రాగానే వెంటనే దానిని Tribunal కు పంపాలనే గవర్నమెంటు ఉద్దేశమా?

*Mr. Speaker:* 'prescribed' means prescribed by rules made under this Act.

శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావు: Rules frame చేసి ఎసెంబ్లి ముందు పెడతారు. వాటిలో ఫలానా allegations అయితే enquiry జరపాలి ఫలానా allegations Tribunal కు పంపాలని—

*Sri N. Sanjeeva Reddy:* Even rules will not contain this. It is a discretion of the Government.

ఏది frivolous, ఏది frivolous కాదు అనే విషయం చట్టంలో చెప్పలేము. We cannot make it in the Act as a hard and fast rule.

*Mr. Speaker:* Ofcourse judgment will be with the Government.

*Sri Mallepudi Rajeswara Rao:* According to the Bill 'prescribed' means prescribed by rules made under this Act." So certain cases which would be enquired into will be prescribed under the rules and will be placed before the House. The House will be entitled to know which of the cases will be referred to the Tribunal.

Once it is said 'prescribed' we are sure that any allegation concerning a case which was prescribed, would automatically be referred to the Tribunal.

ఏఏ cases Tribunal కు పంపాలనే విషయం rules లో prescribe చేయటం కంటే ముందు ప్రిలిమినరీ ఎంక్వైరి చేయిస్తే బాగుంటుంది Rules లో prescribe చేసిన ప్రతి కేసు ఒకె సిరిమో, కాదో ముందు తెలుసుకోకుండానే— automatic గా Tribunal కు refer కావటమేనా లేక ముందు ప్రిలిమినరి ఎంక్వైరి వుండటం మంచిదా ? ఆ విషయం మంత్రిగారు ఆలోచించాలి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : ఎవరో ఒక వ్యక్తి ఒక పెద్ద ఉద్యోగస్తునిపై పర్మిట్ ఇవ్వటానికి లంచం పుచ్చుకొన్నాడనో, లేక సరిగా పనిచేయలేదనో ఒక అర్జి పెడితే వెంటనే ప్రభుత్వం ఏమీ ఆలోచించకుండా వెంటనే Tribunal కు పంపదు. అర్జిపెట్టినవాడు పెద్దమనిషేనా ? లేక interested party యా ? ఒకవేళ ఇతనే పుచ్చుకొని— పైక పెద్దమనుష్యులుగా కన్పిస్తూ, డబ్బు ఇస్తేనే గాని వ్యవహారము నడుపనివారు వుంటారు. అర్జిపెట్టాడా ? అనే విషయాలు పరిశీలించకుండా allegation రాగానే వెంటనే Tribunal కు ఎలా పంపిస్తాము ?

There is a preliminary enquiry. The case goes to the Head of the Department and the Head of the Department enquires into the case first. ఏదైనా అనుమానం వుందన్నప్పుడు ఎక్స్ బ్రాంచికి పంపిస్తాము, ఆ తరువాత we send the enquiry officer into the field. ఆ ఆఫీసరు suspect చేయటానికి కారణాలు కన్పిస్తున్నాయి అని చెప్పి, ఎక్స్ బ్రాంచివారు అదే తెల్పితే we then send it to Tribunal. Government is following the same procedure which hon. Sri M. Rajeswara Rao has just now suggested.

*Mr. Speaker* : The question is :

"That Clause 4 do stand part of the Bill."

The motion was adopted.

Clause 4 was added to the Bill.

*Clause 5*

*Mr. Speaker*: The question is:

"That Clause 5 do stand part of the Bill."

The motion was adopted.

Clause 5 was added to the Bill.

*Clause 6*

*Mr. Speaker*: The question is:

"That Clause 6 do stand part of the Bill."

The motion was adopted.

Clause 6 was added to the Bill.

*New Clause 7*

*Sri Pillalamarri Venkateswarlu*: I beg to move:

"Add the following as Clause 7 and re-number the existing clauses:

'If a case referred to the Tribunal under Section 4 involves an allegation of misconduct in the nature of corruption evidence may be tendered to prove that the accused public servant or any other person on his behalf is in possession of pecuniary resources or property disproportionate to his known resources of income for which he cannot satisfactorily account and upon such proof the Tribunal shall presume unless the contrary is proved that the accused person is guilty of mis conduct'."

*Mr. Speaker*: Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఇది హైదరాబాదు యాక్టులో వున్న విషయమే. దీనిని జాగ్రత్తగా ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. 200, 300 రూపాయలు సంపాదించే ఆఫీసరు 2, 3 ఇండ్లు, 2 కార్లు maintain చేస్తున్నా. అతనిపై allegations direct గా prove కావు. ఏ భార్యపేరు మీదనో, ఏ మామగారి పేరనో అవన్నీ ఉంటాయి. ఇటువంటి సంఘటనలు అనేక చోట్ల వున్నాయి. వీటన్నింటిని proof క్రింద తీసుకొని అతని conduct ను suspect చేసి misconduct గా declare చేయటానికి ఇది అవకాశం కల్పిస్తుంది కనుక దీనిని అంగీకరించాలనీ కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఇది మంచి provision. I entirely agree. కాని అనవసరం. మనకు ఆ అధికారం వుంది ఆయన కారు కొంటే, ఇండ్లు కడితే గవర్నమెంటుకు వ్రాయాలి

While in service he has to write to the Government and take their permission. Apart from State Government Rules we have got Section 5 of the Prevention of Corruption Act of the Government of India. It applies to the whole of India.

ఎక్కడ ఏ propery ఏది తీసుకున్నాసరే అధికలాభాలు గడించి disproportinate income సంపాదించి ఉంటే, Government has a right to take action. Now we are taking action every day even against junior and senior officers కాబట్టి ప్రభుత్వానికి అధికారము లేక పోలేదు. అధికారము లేక నేడుంటే తప్పకుండా బిల్లులో పెట్టేవాళ్ళము. అధికారము ఉన్నది. ఆ అధికారాన్ని చలాయిస్తున్నాము ఈనాడు. ఆ అధికారంగా ఎవరు ఎది కొన్నాసరే, ఇల్లు కట్టుకోవలసినా సరే, he has to apply for permission to the Government. అందులో ఇదో ఇంత అప్పు తీసుకొంటున్నాను, ఈరకంగా చేసినానని వ్రాసుకుంటాడు. ఒక ఆఫీసరు తన కారు మార్చి, ఇంకొక కొత్తకారు కొనవలసినా, even for that he has to take permission. ఈ అధికారాలు అన్నీ ఉన్నాయి. కాబట్టి క్రొత్తగా ఇప్పుడు చేర్చవలసిన అవసరంలేదని చెపుతున్నాను.

*Sri Pillalamarri Venkateswarlu :* Suppose he does that in the name of his relative.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఏదైనాసరే, చిక్కినప్పుడు పట్టుకొంటాము, ఎవరికో బంగారు దొరికిందిఅంటే ఏమిచేస్తాను, అది చిక్కాలి. చిక్కితే పట్టుకోవచ్చు. If somebody purchased gold and put it underground somewhere అది ఎంతవరకు అక్కడ ఉంటుంది, చిక్కేవరకు ఉంటుంది.

*Mr. Speaker* : The question is:

"Add the following as Clause 7 and re-number the existing clauses:

'If a case referred to the Tribunal under section 4 involves an allegation of misconduct in the nature of corruption evidence may be tendered to prove that the accused public servant or any other person on his behalf is in possession of pecuniary resources or property disproportionate to his known resources of income for which he cannot satisfactorily account and upon such proof the Tribunal shall presume unless the contrary is proved that the accused person is guilty of his conduct'."

The amendment was negatived.

*Clause 7*

*Sri Pillalamarri Venkateswarlu*: I beg to move:

"For Clause 7, substitute the following:

'On the conclusion of an inquiry the Tribunal shall report its findings to the Government and to the concerned Government servant and in cases where it finds the Government servant guilty of misconduct shall also give the findings regarding the penalties which should be imposed on such Government servant.

(b) In cases where the Government or the Government servant concerned are not satisfied with the findings given by the Tribunal either of the parties may file a petition before the High Court and in all such cases, the High Court shall constitute a Tribunal from among the Judges of the High Court and the findings of the Tribunal appointed by the High Court shall be final."

*Mr. Speaker*: Amendment moved.

మిస్టర్. స్పీకర్: వెంకటేశ్వర్లుగారి amendment లో "The Tribunal should recommend the penalty అనేది తీసివేసి "Shall give Judgment అని పెట్టుకున్నారు. ఇందులో వారి ఉద్దేశం ఏమిటంటే direct గా High Court కు appeal పెట్టుకోవచ్చు. అది Government కు రాకపోతేనని అదే వారు చెప్పారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Clause 7 కు నా amendment ఒకటి ఉన్నది. That is an entirely separate clause. ఇప్పుడు existing clause ఇది—

"On the conclusion of an inquiry, the Tribunal shall report its findings to the Government and where it finds that the Government servant concerned has been guilty of misconduct, shall recommend the penalties which should be imposed on such Government servant."

అంటే, Tribunal తీర్పుఅంతాకూడా recommendatory అన్నమాట. It is not binding on the Government. దానికి ఇప్పుడు రెండు చిక్కులు ఉన్నవి. మొదటిది, మనము general గా ఆలోచించాలిగాని ఒక ప్రత్యేక instance గురించిగాని, situation గురించిగాని, మనము ఏదీ చేయకూడదు. కొన్ని కొన్ని situations లో, ప్రభుత్వము దాన్ని అమలు జరపకపోవచ్చు. ఒకవేళ అమలు జరిపేటట్లైతే, దానికి సంబంధించిన ఆఫీసరుయొక్క point of view నుబట్టి చూసుకొన్నప్పటికీ, he must have a right of appeal. అదికూడా Tribunal provide చేయవలసిన అవసరం ఉన్నది. గవర్నమెంటు accept చేసినతరువాత right of appeal does not arise. Tribunal తీర్పుఇచ్చే విషయం గురించి ఇప్పుడు Act లో "it will be only communicate of the Government and not to the officer concerned" అని ఉన్నది.

మిస్టర్ స్పీకర్ : ఇంకొక amendment కూడాఉన్నది. Recommendation లేకుండా "shall give the judgement" అని ఉన్నది. దానిపైన గవర్నమెంటు move చేస్తారా లేదాఅని చూడవలసియుంటుంది. Otherwise the High Court will come in, అనేటటువంటి scope తో వారు ఆ amendment ఇచ్చారు. Let us take it and then come to this.

*Sri M. Nagi Reddy (Macherla)* : I beg to move :

"In line 4 of Clause 7 for the word 'recommend' substitute the words 'give judgement for'."

*Mr. Speaker* : Amendment moved.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి : ఇప్పుడు ఈ బిల్లులో, Tribunal విచారించిన తరువాత ఒక purnishment గవర్నమెంటుకు recommend చేస్తే, గవర్నమెంటు దానిని పరిశీలించి అంగీకరించవచ్చు లేక అంగీకరించకపోవచ్చు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా, *prima facie* కేసు ఉన్నదను కోవడంతోటే కాకుండా, departmental enquiry అంతా అయిన తరువాతనే, ఇది Tribunal కు పంపవలసిన అవసరమున్నదని అనుకొన్న తరువాతనే పంపుతామని అన్నారు Tribunal కు పంపించినతరువాత, Tribunal విచారణచేసి గవర్నమెంటుకు ఏదో recommend చేస్తే దాని మీద ప్రభుత్వం చర్యతీసుకొంటే తీసుకోవచ్చు లేకపోతే గవర్నమెంటు ఏ decision తీసుకొంటే అదే final అవుతుంది. Tribunal ఒక decision ఇచ్చినతరువాత అది recommendation గా ఉండకూడదు. అది తీర్పుగానే ఇచ్చేస్తే ఆ తీర్పుమీద .........(Interruption)

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు తెచ్చిన point ముందు చెబుతాను. Perhaps Mr. Venkateswarlu may not speak if I say that. Ten per cent of the cases లో కూడా సరియైన conclusions కు రాలేక పోతున్నాము. Tribunal ఇచ్చేది judgment కాదు. అది report అనుకొంటె అది ఒక recommendatory report. ఆ కేసు suspicious గా ఉండవచ్చు, అనుమానంగా ఉండవచ్చు. ఎద్దైనా కడపట వారు ఒక punishment recommend చెయ్యాలి. కాని చివరికి అతను ఏదో పిల్లలవాడని, పాపం ఏదో తప్పుచేశాడని ఈలాంటి softness రావడంవల్ల 90 per cent of the cases fail అవుతున్నాయి. కాని వాళ్లు hang చేయమంటేమాత్రం ఎక్కడా తగ్గించింది లేదు. ఈ ఆరు ఏళ్ళలో వారు చెప్పిన punishment తగ్గించింది ఎక్కడా లేదు. ఇతడు తప్పుచేసినాడని judgment వ్రాసుకొంటూ వస్తూ చివరకు ఏదో కారణాలవల్ల వాళ్ళు పట్టుకోవడంవల్లనైతేనేమి, లేక ఇతర కారణాలవల్లనైతేనేమి, తక్కువ punishment ఇవ్వవచ్చునని ఏదో warning ఇవ్వమనో, లేక ఏదో కొంత reduction చేయమనో ఆ రకంగా recommend చేసినప్పుడు ప్రభుత్వానికి అధికారం ఉంటుంది. It is only recommendatory. ప్రభుత్వము తన ఉద్యోగస్తుని శిక్షించేముందు, ప్రభుత్వము ఏదో arbitrary గా ఏదో చేశారని అనుకోకుండా ఒక judge యొక్క సలహా పొందడంమాత్రమే. దీనిని మరల High Court కు పంపించాలి. వెంటనే పంపించాలికనుక దానిమీద judgment కూడా ఇవ్వాలని అంటే ఈ రెండు కూడా ప్రభుత్వము ఏ సందర్భంలో కూడా అంగీకరించదు. ఈ విషయం అంగీకరిస్తే ఎంత corrupt ఆఫీసరును అయినాసరే శిక్షించలేము. అది చాలా ప్రమా

దము. ఇంకా procedure liberalise చేయాలనే నాఉద్దేశము. ఇంకా ఎక్కువ మంది అలాటి ఆఫీసర్లను punish చేయడానికి, ఈ procedure ఇంకా liberalise చేసి ఏలాంటి suspicion ఉన్నప్పటికిని, ఏ ఉద్యోగస్థుడు corrupt అని అనుమానం కలుగుతుందో ఆ ఆఫీసరును శిక్షించడానికి వీలుగా ఉండాలనే ఉద్దేశం ఉన్నది. దానికి Constitution amend చేయాలి. అది మనం శాసన సభలో చేయడానికి వీలులేదు ఢిల్లీప్రభుత్వముకూడా ఆ దృష్టితోనే ఆలోచిస్తుంది. అలాంటప్పుడు ఇంకా అడ్డంకులు పెడతాము మేము; judge ఇచ్చిన దాన్ని ఇంకా judge చేయాలి ; High Court తీర్పు ఇవ్వాలి, stay orders ఇవ్వాలి. Supreme Court కు పోవాలిఅంటె అది సాధ్యంకాదు. ఇప్పటికే writ petitions తో corrupt officers ను కూడా punish చేయడానికి వీలు లేకుండా పోతున్నది. కాబట్టి ప్రభుత్వము ఏ పరిస్థితులలోను వారి సలహాలను అంగీకరించలేదని చెప్పుచున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి: అధ్యక్షా, ఇది వదులుకోవడం అనేటటువంటి సమస్య కాదు. ఇప్పుడు ఉన్నటువంటి procedure ప్రకారం ప్రభుత్వము ఒక preliminary enquiry చేసిన తరువాత Tribunal కు పంపించి, వారినుంచి report అంతా వచ్చినతరువాత దానిని అమలుజరిపేటటువంటి పరిస్థితి లేనప్పుడు అటు గవర్నమెంటుకు గాని, Government servant కు గాని appeal చేసుకొనే అవకాశం ఉండడం అవసరం.

*Mr. Speaker* : The question is :

"In line 4 of Clause 7 for the word 'recommend' substitute the words 'give judgement for'."

The amendment was negatived.

శ్రీ పిల్లమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ విషయాన్ని ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు అంతా చెప్పిపోయారు అనుకోండి మేము accept చేయమని. అయితే ఇప్పుడు ఈ corrupt officers ను punish చేయడానికి ఇంకా rules stringent చేయాలి, ఏ మాత్రం suspicion ఉన్నాసరే, punish చేయాలి. ఆ ఉద్దేశాలతో, ఆశయాలతో అంతా ఏకీభవిస్తున్నాము. కాని ఆచరణలో వచ్చేటప్పటికి భేదముకలుగుతున్నది. ఇంతవరకు ఎంతమంది corrupt officers ను punish చేయగలిగినది ఖచ్చితంగా వాళ్ళ యొక్క properties పాపము పెరిగినట్లు పెరిగిపోతున్నప్పటికి, వారిని punish చేయలేకపోయిన సందర్భాలు ఉన్నాయి. కనుక ఏమైన ఆలోచించి చెప్పుతున్నారా అంటే ఏమీలేదు. ఇప్పుడు corruption ఉన్నదనుకోండి, దానికి ఏవిధంగా

ఎంత punishment ఇవ్వాలని గాని, ఫలానా punishment ఉండాలని గాని లేదు. ఇప్పుడు ఏవిధంగాఅయితే దొంగతనానికి minimum and maximum punishment fix చేశామో, ఆవిధంగానే మీరు సమగ్రంగా ఒక Act, Rules frame చేస్తే అది ఒక aspect అనుకోవచ్చు. అటువంటిదేమీ చేయకుండా, corruption కు, you have given more scope than what could have been given by any other body in the world. అలాంటివన్నీ మీ చేతిలో పెట్టుకొని తప్పించుకొని పోతున్నారంటే పోదూమరి? ఈ rules ఇంకా stringent చేయాలని ఎందుకు అనుకోంటున్నారు ? కొంతమంది conduct మీద Tribunal వారు అనవసరముగా లేక పొరపాటువల్ల, కొన్ని కారణాల వల్ల తీర్పుఇస్తుంది అనుకోండి. అప్పుడు వాళ్లకు appeal కు హక్కులేదా ? గవర్నమెంటు చూస్తుందని అంటారు. గవర్నమెంటులో ఉన్న Secretaries మొదలగువాళ్ళు కూడా human beings They too might have individual prejudices- దానివల్ల కూడా ఆ ఆఫీసరు యొక్క case affect కావచ్చును.

తనక్రింద పనిచేసేవారిమీద, తను ఎవరియొక్క confidential files fill up చేస్తాడో వారియొక్క cases ఆయనే consider చేస్తారనేది ఏవిధంగా న్యాయమో, సబబో నాకు అర్థం కావడంలేదు. ఖచ్చితంగా legal aspects ఆలోచించవలసి వచ్చినప్పుడు, "మాకు సదుద్దేశాలు ఉన్నవి, వాటిని నెరవేర్చు కొంటూ పోతున్నాము" అంటున్నారుగాని అది ఆచరణలో కనబడుటలేదు. అందువల్ల ఆ ప్రొసీజరు తెలుపవలసిన అవసరం ఉన్నది. ఒక ట్రిబ్యునల్ తీర్పు అసంతృప్తికరంగా ఉంటుంది. Then the Government with all the material before it, can go to the High Court. ట్రిబ్యునల్సును ఏర్పరిస్తే ఆలస్యం అవుతుందని అంటారు, అవనీయండి, ఆ ఆఫీసరును సస్పెండు చేస్తారుగదా, ఆలస్యం కావడంవల్ల తల్లక్రిందులయ్యేది ఏమీలేదు.

శ్రీ యస్. సంజీవరెడ్డి : జిల్లాలో సెషన్సు కోర్టుకు పోవచ్చునుకదా? ట్రిబ్యునల్ కు ఎందుకు? ప్రతి జిల్లాలోను ఒక జడ్జి ఉన్నాడు. ఆ జడ్జి - కోర్టుకు పోవచ్చును. కేసు పెట్టవచ్చును. తరువాత హైకోర్టు, సుప్రీంకోర్టుకు పోవచ్చును.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అదికాదు, ట్రిబ్యునల్ కు. కోర్టుకు భేద మున్నది. ట్రిబ్యునల్ కు పోతే in camera ఒక రకంగా confidential గా enquiry జరపడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల దీనిని accept చేయాలి, దీనిలో కొంత purpose ఉన్నదని అంగీకరిస్తే convince చేయుట లేక

అవుతుంది. అంతేగాని ఈ ప్రకమంగానే జరుగుతోందనే attitude లో ఉంటే ప్రయోజనం లేదు. When you are prepared to punish, you must lay down penalties for the misconduct of the officer. లేకపోతే చట్టంలోనూ, రూల్సులోనూ బలహీనత తప్ప ఏమీ ఉండదు అందువల్ల నేను సూచన చేసేది accept చేయండి. ఇంకా stringent గా తీసుకురండి. ఈతప్పు చేస్తే యీ punishment అని corrupt officerను ఖచ్చితంగా punish చేస్తే corruption తొలగిపోతుంది. లేకపోతే పాపము పెరిగినట్లు పెరిగిపోతుంది. అందుకు యిప్పుడున్న రూల్సు సరిపోవని, నేను చెబుతున్నది తప్పక ఆమోదించమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: Corrupt officer ను punish చేయడానికి అవకాశము కల్పిస్తున్నామని అంటున్నారు. కాదు. ఇప్పుడు ఏ చిన్న punishment యిచ్చినా రిట్ పిటీషన్‌కు వెళ్లుతున్నారు. రిట్ పిటీషన్ లేకుండా punishment enforce ఐనది ఎక్కడా లేనేలేదు. అసలు ఒక వెయ్యి కేసులు పట్టుకుంటే 10 కేసులలో కూడా punish చేయలేకుండా పోతున్నాము. ఆ పదింటిలో punishment యిచ్చిన వెంటనే రిట్ పిటిషన్‌కు వెళ్ళుతున్నారు. అటువంటివారికి మళ్ళీ ఉద్యోగము యివ్వవలసివస్తోంది. ఇలాంటి పరిస్థితులలో corruption తగ్గించడానికి వారు help చేస్తామంటున్నారు; అదికాదు, ఇంక impediments కలుగచేస్తున్నారు. Punish చేయడానికి వీలులేకుండాఉన్న పరిస్థితులలో, వారు చెప్పినది అంగీకరిస్తే. యీ 10% కూడా punish చేయుటకు వీలుండదు. అందువల్ల దానిని ఏ పరిస్థితులలోను అంగీకరించుటకు వీలుండదు.

*Mr. Speaker*: The question is :

"For Clause 7, substitute the following :

'On the conclusion of an inquiry the Tribunal shall report its findings to the Government and to the concerned Government servant and in cases where it finds the Government servant guilty of misconduct it shall also give the findings regarding the penalties which should be imposed on such Government servant.

(b) In cases where the Government or the Government servant concerned are not satisfied with the findings given by the Tribunal either of the parties may file a petition before the High Court and in all such cases the High Court shall constitute a Tribunal

from among the Judges of the High Court and the findings of the Tribunal appointed by the High Court shall be final."

The amendment was negatived.

శ్రీ మల్లిపూడి రాజేశ్వరరావు : క్లాజు 7 లో ఒక చిన్న సూచన చేస్తున్నాను.

The clause reads; "On the conclusion of an inquiry, the Tribunal shall report its findings to the Government and where it finds that the Government servant concerned has been guilty of misconduct, shall recommend *the penalties* which should be imposed on such Government servant."

కనీసం ఆ penalties ఏమిటో రూల్సులో prescribe చేయకపోతే ఏవిధంగా విధిస్తారు ? ఇందులో లేకుండా రూల్సులో ఎలా prescribe చేస్తారు ?

I therefore suggest that for the words 'the penalties' the words 'any of the penalties as may be prescribed' may be substituted.

శ్రీ యన్. సంజీవరెడ్డి : They are there already. పాతరూల్సులో penalties ఉన్నవి. అన్నింటికీ dismissal ఉండదు. There are a number of varieties prescribed in the rules.

*Mr. Speaker*: The question is:

"That Clause 7 do stand part of the Bill."

The motion was adopted.

Clause 7 was added to the Bill.

*Clause 8*

*Mr. Speaker*: I am not allowing the amendment given notice of by Sri M. Nagi Reddy and Sri B. Sankariah. Is the hon. Member Sri Pillalamarri Venkateswarlu moving his amendment?

*Sri Pillalamarri Venkateswarlu*: There is no use of moving the amendment.

*Mr. Speaker :* The question is :

"That Clause 8 do stand part of the Bill."

The motion was adopted.

Clause 8 was added to the Bill.

*Clauses 9 to 11*

*Mr. Speaker* : The question is :

"That Clauses 9 to 11 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 9 to 11 were added to the Bill.

*Clause 1*

*Mr. Speaker* : The question is :

"That Clause 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

*Preamble*

*Mr. Speaker* : The question is :

"That Preamble do stand part of the Bill."

The motion was adopted.

The Preamble was added to the Bill.

*Sri N. Sanjeeva Reddy :* Mr. Speaker, Sir, I move:

"That the Andhra Pradesh Civil Services (Disiplinary Proceedings Tribunal) Bill, 1959 be read a Third time and passed."

*Mr. Speaker* : Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

"That the Andhra Pradesh Civil Services (Disiplinary Proceedings) Bill, 1959, be read a third time and passed."

The motion was adopted.

*The Andhra Pradesh Public Libraries Bill, 1959.*

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ బిల్లు తీసుకొందాము.

శ్రీ పి. రామాచార్లు (ధర్మవరం): ఈ లైబ్రరీస్ బిల్ ఇంతవరకు మీరు మాకు యిచ్చిన ప్రోగ్రాములో చివరకు వస్తుందని ఉన్నది.

విద్యాశాఖామంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు) : ఆర్డరులో వరుసగా మిగతా బిల్సు పూర్తి అయినతరువాత యిప్పుడు ఇది వచ్చినది.

మిస్టర్ స్పీకర్ : అవన్నీ అయిపోయినవి. అవన్నీ ఉంటే యింకా నాలుగయిదు రోజులు పట్టేది. అసలు మనం 20 వ తేదీవరకు కూర్చోనక్కర లేదేమో.

శ్రీ పి. రామాచార్లు : మేము లైబ్రరీసు బిల్లు తేలేదు. ముఖ్యమైన బిల్లు కాబట్టి రేపటికి వాయిదా వేయండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఇవ్వాళ బిల్లును ప్రతిపాదించి మంత్రిగారు explain చేస్తే రేపు క్లాజువారీ చర్చ జరుపవచ్చును.

*Sri P. Anthony Reddy (Anantapur) :* We have a number of amendments to give and if you give some time for giving amendments, by postponing the first reading to a future date, it will be very helpful to all of us.

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు : రేపు పూర్తిచేసినట్లయితే నాకు అభ్యంతరంలేదు. శనివారం non-official day. సోమవారం నేను ఊరిలో ఉండకపోవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇవాళ general discussion పూర్తి చేసి రేపు క్లాజువారీ చర్చ పూర్తిచేద్దాము.

*Sri S. B. P. Pattabhi Rama Rao :* Mr. Speaker, Sir, I beg to move :

"That the Andhra Pradesh Public Libraries Bill, 1959, be read a First time."

The Madras Public Libraries Act, 1958 which was brought into force in the composite Madras State with effect from 1-4-1950 is in force in the Andhra area of this State. The Hyderabad Public Libraries Act, 1955 which was brought into force in the erstwhile Hyderabad State with effect from 1-7-1955 is in force in the Telan-

gana area of this State. Consequent on the formation of Andhra Pradesh, it has become necessary to have a single comprehensive Libraries Act for the entire State replacing the Madras Public Libraries Act and the Hyderabad Public Libraries Act.

With a view to formulate proposals for a common legislation, an expert committee was constituted in June 1957. The committee prepared a draft bill which was placed before a joint meeting of the State Library Committee, Andhra and the State Library Council, Telangana, Hyderabad, in December 1957. Taking into consideration the views of the committee and the council, the Director, Public Libraries, prepared a revised draft bill which was examined very carefully by the Government. Views of experts like Dr. S. Ranganathan, formerly Librarian, Madras University, have also been taken into consideration and the Bill as finalized is now before the House.

Though the provisions of the Bill follow substantially the provisions of the Madras Public Libraries Act and the Hyderabad Public Libraries Act, the following important modifications have been made—

1. Provision for the constitution of State Library Committee has been made in the Bill itself instead of in the Rules.

2. There is provision for formation of a separate department of Public Libraries Provision also exists for appointment of a separate Director when necessity arises.

3. Due representation has been provided in the State Library Committee for the members of the State Legislature, the Andhra Pradesh Library Association and the Municipal Corporations of Hyderabad and Secunderabad among others.

4. The Director, Public Libraries, will exercise powers subject to the control of the Government.

5. The Director will submit to the State Library Committee reports on the working of libraries whenever necessary.

6. Only one local library authority will be constituted for the two cities of Hyderabad and

Secunderabad instead of two as provided for in the Hyderabad Public Libraries Act.

7. Under the existing Act, library cess is levied at six pies per whole rupee of the property tax ; the bill provides for the levy of cess of 4 naya paise per rupee.

I may add, Sir, that the Bill has been very carefully drafted keeping in view the financial resources of the State and the objects of modern public libraries. I now request the hon. Members to accept the motion before the House.

*Mr. Speaker :* Motion moved.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా! భారతదేశములో బాగా ఉన్నతముగా రాజకీయ చైతన్యము కలిగి విజ్ఞానయుతముగా ఉన్నది అని గుర్తింపబడిన ఆంధ్రప్రదేశ్ మొత్తానికి కలిపి ఒక గ్రంథాలయబిల్లు రావటము చాలా సంతోషము. ఆంధ్రప్రాంతంలో కానీండి, తెలంగాణా ప్రాంతంలో కానీండి, మన రాజకీయ చైతన్యము, మన ప్రజలలో ఉన్న ఉత్సాహము అంతా గ్రంథాలయ ఉద్యమముతో ప్రారంభమయినదని చెప్పక తప్పదు. ఏ గ్రామములో అయితే గ్రంథాలయము ఉన్నదో, ఆ గ్రామము సాంస్కృతికముగా, వైజ్ఞానికముగా, రాజకీయముగా సజీవముగా ఉన్నది అని చెప్పటానికి వీలున్నది. గ్రంథాలయము లేని గ్రామము ఎల్లప్పుడూ తగాదాలతో నిండియుంటుందిగాని, ఆ గ్రామము అన్ని రంగాలలో ఉన్నతస్థాయికి పోజాలదు. ఆంధ్రరాష్ట్రి ఉద్యమములో ప్రధానస్థానము వహించినది గ్రంథాలయ ఉద్యమము. మేమరుకూడ గ్రంథాలయ ఉద్యమములో ఎక్కువ కృషి చేశారు. మాలాంటివారిని "మీరు ఏ కాలేజీలో చదువుకొన్నారు?" అని అడిగితే, మేము లైబ్రరీ యూనివర్సిటీలో చదువుకొన్నాము అని చెప్పుటకు మాకు సహజంగా గర్వంగా ఉండేది. ఒక గ్రంథాలయము ప్రారంభించటము అంటే—అది సాంఘిక సేవకు ఒక రూపం అన్నమాట. మన కౌన్సిల్ అధ్యక్షులవారు ఒకసారి ఒకమాట చెప్పారు. మా ఊళ్ళో గ్రంథాలయం పెడతామని ఎవరైనా ఉత్తరం వ్రాస్తే "అక్కడొక స్పార్క్ బయలుదేరింది: ఒక అగ్నిహోత్రం బయలుదేరింది: ఒక జ్వాల బయలుదేరింది: ఇది ఆంధ్రకు చాలా సహాయం చేస్తుంది" అని వారు చాలా ఉత్సాహపడేవారు. ఎవరైనా ఒక యువకుడు గ్రంథాలయం స్థాపించి, ఒక నెల పనిచేసి ఉండనివ్వండి; లేదా రెండు నెలలు పనిచేసి ఉండనివ్వండి, తర్వాత అతడు ఏదైనా ఒక ఉద్యోగంలోకి వెళ్ళనివ్వండి, అతడు వెళ్ళిపోయిన తర్వాత మరొక యువకుడు బయలుదేరి, అక్కడ స్థాపింపబడిన గ్రంథాలయమును నడపటం జరుగుతూ వచ్చింది. ఆంధ్ర ఉద్యమములో

గ్రంథాలయ ఉద్యమానికి చాలా విశిష్టత ఉండినది. ఆంధ్ర ఉద్యమములో గ్రంథాలయ ఉద్యమము చాలా ప్రధానముగా ఉన్నది. ఈ గ్రంథాలయ ఉద్యమము ఆంధ్రదేశములో 1913 వ సంవత్సరములో బయలుదేరింది. 1914 వ సంవత్సరములో శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారి అధ్యక్షతన ప్రథమ గ్రంథాలయ మహాసభ రాజమహేంద్రవరములో జరిగినది. దానికి తమబోటి పెద్దలందరూ హాజరైనారు. అప్పటినుండి ఇప్పటివరకు— ఎన్ని రాజకీయ అభిప్రాయాలు ఉన్నా, అందరు కలిసి కూర్చునేచోటు ఏదన్నా ఉన్నదా అంటె, అది ఒక్క గ్రంథాలయమేనని చెప్పగలను. గ్రంథాలయములో ఎవరికి కావలసిన ఇన్‌స్పిరేషన్ వారు తీసుకోవచ్చును. ఎవరికి కావలసిన పుస్తకాలు వారు చదువవచ్చును. ఏ సిద్ధాంతాలైనా చదువవచ్చును. ఆ చదువుకొన్న ఉపయోగము బయట ఉంటుంది. అందరూ కలిసి చదువుకోటానికి, కూర్చోటానికి, మాట్లాడుకోటానికి, సన్నిహిత సహచర్యం పొందటాన్కి వీలైన స్థలము గ్రంథాలయము మాత్రమే ఉన్నదని నా దృఢ విశ్వాసము.

అది ఎల్లకాలం ఉంటుందని కూడ నా దృఢ విశ్వాసము. ఆంధ్రదేశంలో గ్రంథాలయ ఉద్యమము ప్రజాఉద్యమముగా బయలుదేరింది. దానికి ప్రభుత్వము యొక్క అండ లేదు. అండ లేకపోగా, గ్రంథాలయం ఎక్కడైనా పెడితే, దానిపైన కావలసినంత నిఘాలుండేవి. తెలంగాణాలో గస్తీ నిషాన్ అని చెప్పి గ్రంథాలయాలపైన నిఘా ఉంచేవారు. పొలిటికల్ విషయాలకన్నా కూడ ఎక్కువగా గ్రంథాలయాల వెంటబడి తరిమేవారు. మనవైపున గ్రంథాలయాలు పెడితే అందులో ఎవరెవరు పనిచేస్తున్నారు, అక్కడేమేమి మీటింగ్‌లు జరుగుతున్నాయి, జాతీయఉద్యమానికి దానికి ఏదైనా సంబంధం ఉన్నదా ? జాతీయ ఉద్యమానికి సంబంధించిన పుస్తకాలు అందులో ఉన్నాయా ? అనే విషయాలన్నీ ప్రభుత్వంవారు ఆలోచించేవారు. అందువల్ల మన ఆంధ్రదేశంలోని ఎనర్జీకి, పొటన్షియాలిటీకి, విజ్ఞానానికి కేంద్రాలు గ్రంథాలయాలు. మనము ఇతర రాష్ట్రాలలో ఉన్నటువంటి గ్రంథాలయ ఉద్యమం గురించి ఆలోచించుకొంటే— బరోడా గ్రంథాలయ ఉద్యమము చాలా గొప్పదిగా మనము చెబుతూఉన్నాము. అక్కడ ప్రజాసహాకారము చాలా తక్కువగా ఉండినది. అక్కడ ప్రభుత్వాన్ని డబ్బు అడిగి ఏవో కొన్ని పుస్తకాలు పెట్టి, కొన్ని గ్రంథాలయాలను పెట్టటానికి ప్రయత్నంచేశారు. కాని గవర్నమెంట్ మీద ఆధారపడి వారు చేశారు. కాని ఆంధ్రదేశంలో ఆవిధంగా కాదు. గవర్నమెంట్ డబ్బు ఇవ్వకపోతే తామే అవస్థపడి, ఎక్కడనుంచో డబ్బు తీసుకువచ్చి, ఆత్మవిశ్వాసంతో "ఇదిగో- మా గ్రంథాలయము" అని పెట్టటం జరిగింది. ఆంధ్రదేశంలో గ్రంథాలయ ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారింది.

1920 వ సంవత్సరంలో పెద్దలందరూ యీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్నారనేది చెప్పకతప్పదు. అది ప్రభుత్వదృష్టికి ఎప్పుడు తీసుకురాబడిందంటే— కొండా వెంకటప్పయ్య పంతులుగారు కౌన్సిల్‌కు మెంబరుగా వచ్చినపుడు గ్రంథాలయాలకు ప్రభుత్వం కొంత గ్రాంటు ఇవ్వాలనే విషయాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చారు. దానిని చివరకు ప్రభుత్వమువారు ఒప్పుకొన్నారు. పదివేల రూపాయలు గ్రంథాలయాలకు గ్రాంటు ఇవ్వాలన్నారు. గ్రంథాలయాలకు ప్రభుత్వము గ్రాంటు ఇచ్చినప్పటినుండి గ్రంథాలయాలకు ఒక బెడద వచ్చింది. "ఆ గ్రంథాలయంలో ఏఏ పుస్తకాలు ఉన్నవి? గాంధిగారి చరిత్ర ఉన్నదా? వారి ఆత్మకథ ఉన్నదా? ఆ పుస్తకాలు తీసిపారేయి" అని ప్రభుత్వం చెప్పే పరిస్థితి వచ్చింది. రాజకీయపు పుస్తకాలు, విజ్ఞానము ఇచ్చే పుస్తకాలు లేకుండా, ఇంగ్లీషువారి గొప్పతనాన్ని తెలిపే పుస్తకాలు మాత్రమే అందులో ఉంచటం జరిగింది. చాలా గ్రంథాలయాలు గవర్నమెంట్ గ్రాంటు అక్కరలేదని చెప్పటం జరిగింది. బెంగాల్‌లో గ్రంథాలయ ఉద్యమం ఉన్నది. అది కాలేజి ఉద్యమము. పంజాబ్‌లో గ్రంథాలయ ఉద్యమము ఉన్నది. అది హైస్కూల్ ఉద్యమంగా ఉన్నది. తమిళనాడులోని గ్రంథాలయ ఉద్యమము కేవలము బస్తీలలో మాత్రమే ఉన్నది. బొంబాయి రాష్ట్రంలో గ్రంథాలయ ఉద్యమము బొంబాయి, పూనా సిటీలలో మాత్రమే ఉన్నది. ఆ రెండు సిటీలకు మాత్రమే సంబంధించిఉంది కాని ఆంధ్రదేశంలో గ్రంథాలయ ఉద్యమము బస్తీలలో, గ్రామాలలో, పల్లెలలో బయలుదేరింది. ఎక్కడపడితేఅక్కడ యువకులు ఉత్సాహంతో ముందుకువచ్చారు. "నా పెళ్ళికి వచ్చినవాడు నాతమ్ముడు పెళ్ళికి రాడు; నాతమ్ముడి పెళ్ళికి వచ్చినవాడు నా రెండోతమ్ముడి పెళ్ళికి రాడు" అన్న పద్ధతిలో ఒక ఉద్యమం ప్రారంభించిన అతను కొంతకాలం పనిచేసి వెళ్ళిపోతే, మళ్ళీ ఇంకో యువకుడువచ్చి ఆజ్యోతిని వెలిగిస్తున్నాడు. ఈనాటివరకు ఆంధ్రదేశంలో ఆరిపోకుండా ఉన్నటువంటి జ్యోతి—గ్రంథాలయజ్యోతి. ఈనాడు ఆంధ్రప్రఖ్యాతి ఏదన్నా ఉన్నదంటే—దానికి కారణం ఈగ్రంథాలయ జ్యోతేనని చెప్పకతప్పదు. ఈ గ్రంథాలయజ్యోతికి తెలంగాణాలో ఒక రూపము, ఆంధ్రలో ఇంకోరూపము ఉన్నది. అక్కడ రెండుసంఘాలు ఉన్నవి. అయితే బొగ్గులోనుండి రత్నాలు మణులు వచ్చినట్లుగా, బొగ్గులసీమగాఉన్న సింగరేణి ప్రాంతంలో నైజాంయొక్క ఛత్రఛాయక్రింద ఏమవుతుందోననేభయంఉన్న పరిస్థితులలో బూర్గుల రామకృష్ణరావుగారి అధ్యక్షతక్రింద ప్రథమంగా ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభ జరిగింది. అదే ఆంధ్రతెలంగాణా చరిత్రలో బహిరంగంగా, సమిష్టిగా, జరిగిన మొట్టమొదటి సాంస్కృతిక సమావేశము. అదే విశాలాంధ్రకొరకు అగ్గనై జేషనల్‌గా, ఒక సంఘంగాఏర్పడి జరుపుకొన్న సమావేశము. ఈ సమావేశము జరిగింది సింగరేణి కాలరీస్‌లో—బొగ్గులోనుండి

రత్నాలు వస్తాయని మనం అనుకొంటూ ఉండినాము. అదేవిధంగా మనము బొగ్గులోనుండి రత్నాలు పరుకొన్నాము. ఆరత్నమే యీనాడు ఆంధ్ర ప్రదేశ్‌గా పరిణామము చెందింది. ఈనాడు ఆంధ్రప్రదేశ్ భారతదేశం మొత్తములో వైజ్ఞానికంగా ముందు ఉన్నది అని అనుకొంటున్నాము.

అమెరికాలో గ్రంథాలయాలు ఉన్నవి. దానికి కావలసినటువంటి శాసనాలు ఉన్నవి. ఇంగ్లండ్‌లో గ్రంథాలయాలు ఉన్నవి. దానికి కావలసిన శాసనాలు ఉన్నవి. అయితే మనదేశంలోకూడ గవర్నమెంట్ ద్వారా గ్రంథాలయాలు నడిపితే బాగాఉంటుందనే అభిప్రాయం కొందరికివచ్చింది. అందుకు ముందు పుస్తకాలు ఎట్లా నిర్ణయించాలో తెలియదు. ఈ గ్రంథాలయాలకు సంబంధించి గొప్ప సేవచేసినటువంటివారు—శ్రీ యస్. ఆర్. రంగనాథన్ గారు, వారిని మనం చాలా ఉన్నతంగా గౌరవించాల్సిన అవసరము ఉన్నది. వారు తమకు వచ్చినడబ్బు దాచిపెట్టి ఆరులక్షల రూపాయలు ప్రోగుచేసి, సైన్స్ లైబ్రరీకి ఒకసీటు ఏర్పాటు చేయటానికి మద్రాసు యూనివర్శిటీకి ఇచ్చారు. వారు గ్రంథాలయాలకొరకు సర్వము అర్పణచేసిన మహానుభావు అని చెప్పాలి. ఈగ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న పెద్దలు—అయ్యంకి వెంకటరమణయ్య పంతులుగారు, సూరి నరసింహశాస్త్రిగారు, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, పాతూరి నాగభూషణంగారు, శ్రీ కస్తూరి కుటుంబరావు, శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, శరణు రామస్వామిచౌదరి సురవరం ప్రతాపరెడ్డి, కోదాటి నారాయణరావు మున్నగు పెద్దలు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు లేకపోతే అసలు బహుశా గ్రంథాలయాలే ఉండేవికావు. ఎవరైనా కుర్రవాడు ఉత్తరంవ్రాసి పత్రిక కావాలంటే, వెంటనే పత్రిక ఇచ్చేవారు. దాంతో అక్కడ ఒక కల్చరల్ సెంటర్ తయారై, పత్రిక వచ్చేది. తర్వాత సంవత్సరంనుండి పుస్తకాలన్నీ తెప్పించుకొనేవారు. ఆవిధంగా మన ఆంధ్రజాతికి ఉన్నతస్థానము వచ్చింది. శ్రీ మాడపాటి హనుమంతరావుగారిలాంటి పెద్దలు ఆంధ్ర పితామహులుగా ఉండి, ఆంధ్రను ఉన్నతికి తీసుకువచ్చారు. ఈ పరిస్థితిలో ఇతర దేశాలలో ఉన్నటువంటి గ్రంథాలయ శాసనములయొక్క ప్రభావము మనమీద పనిచేసింది. గ్రంథాలయాలకు శాసనం ఉండాలా, అక్కరలేదా అన్న ఆలోచన వచ్చింది. ఈ విషయంలో కొందరిమధ్య భేదాభిప్రాయము వచ్చింది. కొందరు ప్రజలపైన పన్నులు వేయవలవస్తుంది కాబట్టి, శాసనము అక్కరలేదని అన్నారు. కొందరు "ఆ డబ్బు ప్రజలు ఇచ్చుకొన్న డబ్బు; ఆ డబ్బు గవర్నమెంటుది కాదు; ప్రజల కుపయోగపడే లైబ్రరీలకు, ప్రజలనుండి ఎందుకు డబ్బు వసూలుచేయకూడదు? గ్రంథాలయాలకు ఒక శాసనం ఉండాలి" అని అభిప్రాయపడ్డారు. పాతూరి

నాగభూషణంగారిలాంటి యువకులు నిలవబడి యీ ఉద్యమం నడిపారు. ఈ ఉద్యమం ఎట్లాంటిదంటే— ఇది ఒక శివాలయం. ఇక్కడేమీ దొరికేది ఉండదు. ఇక్కడ పుస్తకాలు ఉంటాయి. ఎవరికైనా, తీసుకుపోయిన పుస్తకాలు ఇమ్మనమంటే, "నీతాతగారి ముల్లె అడిగేందుకు నీవెవరవు?" అంటారు. రాష్ట్రప్రభుత్వం యీ గ్రంథాలయాలవైపు సానుభూతితో చూసేటట్లు లేదు. గ్రంథాలయంలో పుస్తకాలు చదివినతర్వాత, మొనగాడై ఆ గ్రంథాలయాన్నే మరచిపోతూంటారు. ఈ జ్యోతియొక్క వెలుగును పొందినవాడు ఆ జ్యోతిని జ్ఞాపకం ఉంచుకోడు అందుకే మనవాళ్ళు ఒక సామెత చెపుతారు. దీపపుసెమ్మకు క్రింద ఎప్పుడూ చీకటే ఉంటుందని సామెత చెబుతారు. దాంట్లో పనిచేసే వాడికి ఆనందం ఒక్కటే "నా లైబ్రరీలో చదువుకొన్నవాడు పెద్దవాడైనాడు" అనే ఆనందం ఒక్కటే అతనికి ఉంటుంది. ఆవిధంగా అభిప్రాయ భేదాలు వచ్చినపుడు— పుణ్యమూర్తుల రాజశేఖరంగారు కూడ అప్పుడు ఉన్నారు. అప్పుడు మద్రాసులో జరిగిన ఒక సమావేశంలో పెద్ద తీవ్రమైన చర్చ వచ్చింది. లైబ్రరీ యాక్టు ఉండాలా, అక్కరలేదా అన్న సమస్యపైన చాలా తీవ్రమైన చర్చ వచ్చింది. ఆ రోజున చివరకు కొట్లాటలు వచ్చేసి, వెళ్ళిపోతామేమోననే అనుమానం కూడ వచ్చింది. నేను, రాజశేఖరంగారు, పాతూరి నాగభూషణంగారు లైబ్రరీ శాసనం ఉండాలని చెప్పాము. రెబిలియస్ట్రియో— అని మా ముగ్గురికి పేరు పెట్టారు. మేము లైబ్రరీ శాసనం ఉండాలనేదానిని అంగీకరించాము.

శ్రీ రంగనాథంగారు గ్రంథాలయోద్యమాన్ని తిట్టారు. తిడితే ఆయనకు వ్యతిరేకంగా నేను పోట్లాడాను. అప్పుడు ఆయన "నేను పొరపాటు చేశాను. గ్రంథాలయోద్యమాన్ని గౌరవిస్తున్నాను" అన్నారు. అందువల్ల గ్రంథాలయోద్యమం పడిపోలేదు. ఇప్పటికికూడ ఉన్నది. జహీర్ అహమ్మద్ మొదలైన వాళ్ళంతా ఒత్తిడి చేసి మద్రాసులో మొట్టమొదట ఈ బిల్లు కృష్ణస్వామి అయ్యర్ గారు తీసుకువచ్చారు. తక్కిన రాష్ట్రాలు కూడ గ్రంథాలయం బిల్లు పెట్టడమా, వద్దా అని ఆందోళన పడుతున్నాయి. హైదరాబాద్‌లో కూడ ఒక బిల్లు ఉన్నది, ఆంధ్రలో ఒక బిల్లు ఉన్నది. ఈ రెండింటినికి కలిపి జరాసంధుడి మాదిరిగా కాకుండా ఏకీకరణకొరకు ప్రత్యేకంగా ఒక బిల్లు తీసుకురావడం చాల సంతోషం. గ్రంథాలయోద్యమం గురించి మనం యింతపని చేస్తుంటే **All India Government** కు యివ్వాళ జ్ఞాపకం వచ్చింది. వారు ప్రత్యేకంగా ఒక కమిటీని వేశారు, వారు దేశమంతా తిరిగారు. **Library** ఉద్యమం దృష్ట్యా ఆలోచించుకున్నప్పటికీ, శాసనాన్ని పరిపూర్ణంగా అమలు జరపడం దృష్ట్యా ఆలోచించుకున్నప్పటికీ, గ్రంథాలయాలకొరకు ప్రజలపై పన్నులు వేసినా

చెల్లించుకుంటాం అని చెప్పగలిగే శక్తి South India లో ముఖ్యంగా ఆంధ్రకే ఉన్నది. అందువల్ల డబ్బు యివ్వడానికి మనం ఎప్పుడూ భయపడడం లేదు. ఎంత యివ్వాలి అనేది వేరే విషయం. All India Government వారు 25 సంవత్సరాల plan ఒకటి వేయాలని నిర్ణయించారు. ఆ 25 సంవత్సరాలలో ఇండియా మొత్తానికి 33 కోట్ల రూపాయలు ఖర్చుచేయాలని అందులో ఒక్కొక్క రాష్ట్రానికి 6 కోట్లువరకు ఖర్చుచేయాలని దానికి కావలసిన స్కీమ్స్ అన్నీ తయారుచేశారు. గ్రంథాలయాలు అంటే పుస్తకాలు ఊరికే పెట్టటంకాదు. ఆ గ్రంథాలయాలను ఎవరు నిర్వహించాలి, ఎట్లా నిర్వహించాలి అనేది ముఖ్యం. అన్నింటికంటె ముఖ్యమైనది డబ్బు యివ్వాల్సిన అవసరం లేకుండా ప్రతివాడు పుస్తకాలు చదివే అవకాశం ఉండాలి. Public service కొరకు ఉపయోగపడాలనేదే ప్రధానమైన అంశం. అందుకు సంబంధించిన బిల్లు తీసుకువచ్చారు. దీనిలోకూడ కొంత అసమగ్రత ఉన్నది. ఈ బిల్లు సంపూర్ణం అని అంగీకరించడానికి వీలులేదు. రంగనాథన్‌గారితో కూడ మాట్లాడాము అన్నారు. రంగనాథన్‌గారు చెప్పినది ఏమిటంటే—నేను చెప్పిన 33 పాయింట్‌లలో 3 పాయింట్‌లుమాత్రం ఒప్పుకోలేదు. తక్కిన 30 ఒప్పుకున్నార"న్నారు. కాని అసలు ముఖ్యమైనవి. ఆ మూడు పాయింట్లే అనికూడ చెప్పారు. Library Authority ని D E. O. క్రింద, Director క్రింద పెట్టడంవల్ల వారు ఎక్కువ శ్రద్ధ చూపించలేకుండా ఉన్నారు. అందువల్ల పనులు జరగకుండా పోతున్నాయి. తెలంగాణాలో జిల్లాల ప్రకారం ఒక్కొక్కచోట ఒక కేంద్ర లైబ్రరీని ఏర్పరచడం, వాటికి కావలసిన centres ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడం, యివన్నీ జరుగుతున్నాయి. కాని క్రోడీకరణ జరిగి పని జరగడంలేదు. Library Act వచ్చినందువల్ల library వ్యవహారాలు అంతా గవర్నమెంటు డిపార్టుమెంటు అయిపోయి యిదివరకు పుష్టిగా నడిచిన ఉద్యమం బలహీనమై ప్రజా ఉద్యమంగా రూపొందదేమోనని నాకు భయముగా ఉన్నది. ఎందుకంటే, గవర్నమెంటు సహాయం కోరినప్పుడు అది సంపాదించే ఉపాయం ఆలోచిస్తాము. ఇక్కడ నుంచి జరగాల్సిన పనిని మరిచిపోతాము. అందువల్ల గ్రంథాలయ కార్యకర్తలందరికి ఒక మనవి చేస్తున్నాను. ఈ Act ఉన్న పనిని సౌకర్యం చేయడానికి పనికివస్తుందని అభిప్రాయ పడాలి. ఇదివరకు గ్రంథాలయోద్యమాన్ని ఎంత ఉన్నతంగా నడిపామో అంతకు మూడురెట్లు ఉన్నతంగా ప్రజా ఉద్యమంగా నడిపించాలి. ప్రజలచేత పుస్తకాలు చదివించేటట్లు చేయవలసిన అవసరం ఉన్నది. ఆంధ్రదేశంలో విజ్ఞానస్థాయిని పెంచాలి. ఎక్కువమందిచేత పుస్తకాలు చదివించాలి. ఎక్కువమందికి పుస్తకాలు అందించాలి. తెలుగులో ఒక సామెత ఉన్నది, "వచ్చేంతవరకు వల్లించాలి. చచ్చేంత వరకు చదవాలి" అని. కనుక మనం పుస్తకాలన్ని వచ్చేంతవరకు వల్లించి చచ్చేంతవరకూ చదువుతూ ఉండి 'ever

student' అనే పద్ధతిలో ఉండడానికి ఈ గ్రంథాలయ శాసనం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను. దీనిలోఉన్న లోపాలను clause వారీ చర్చ వచ్చినపుడు చెబుతాను. శాసనం తీసుకు వచ్చినందుకు సంతోషమేగాని అసమగ్రంగా తీసుకు వచ్చినందుకు అసంతృప్తిమాత్రం ఉన్నది. అందువలన మనమందరం కలిసి మాట్లాడుకుని పిత్తైనంతవరకు agreed గా పోవాలని నా కోరిక. మంత్రి గారికి కూడ ఈ అభిప్రాయమే ఉన్నదని అనుకుంటున్నాను. ఈ గ్రంథాలయ శాసనాన్ని ఆంధ్రప్రదేశ్ మొత్తానికి తీసుకువచ్చినటువంటి బిల్లు ఆంధ్రులు మొట్టమొదటగా democratic decentralization శాసనం తీసుకువచ్చి. దానిలో ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ, ఆ credit ఎట్లా అయితే పొందామో అట్లాగే అన్నిటిలోకూడ credit పొందడానికి మనం ప్రయత్నిద్దాం. దీనిలో లోపాలు చాల ఉన్నాయి. మంత్రిగారికి మనకు నిరంతర వివాదాలు తప్పవు. కాని major issues లో మాత్రం మనమందరం కలిసి ఉండడం అవసరం. Details వచ్చినప్పుడు అన్నీ మాట్లాడుతాను. ఈ బిల్లును తీసుకువచ్చినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తూ దీనిని అమలు జరపడానికి ప్రయత్నించమని fool proof గా చేయాల్సిన అవసరం ఉన్నదని మీద్వారా విన్నవిస్తూ దీనిని బలపరుస్తున్నాను.

*కె. సుబ్బారావు (హిందుపూర్ జనరల్): అధ్యక్షా, సమగ్ర ఆంధ్ర దేశానికి ఒక చక్కని బిల్లు తయారుచేసి సభ ఎదుట పెట్టినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. "No Act is perfect; no law is permanent" ఇంతలోనే సవరణ ముగిస్తుందనుకోకుండా వచ్చినంతవరకు దీనిని చక్కగా ఆలోచనచేసి సభ్యులు యావన్మంది ఏకగ్రీవంగా మంజూరు చేయవలసిందని కోరుతున్నాను. ఆంధ్రదేశం మద్రాసు కోస్తాలో ఉన్నప్పుడు శ్రీ అవినాశ లింగంగారు ఈ చట్టం తెచ్చినప్పుడు చాలమంది "ఉన్న కర్మకుతోడు ఉపాకర్మ ఒకటి" అన్నట్లు ఉన్న శిస్తులకుతోడు ఈ శిస్తుకూడ వేయడం ధర్మమా అని ప్రశ్నించినవాళ్ళు లేకపోలేదు. గ్రంథాలయం అని ఎందుకు చెపుతున్నారంటే అనేకమంది గ్రంథాలయాలన్నీ లయం అయిపోయినవి— ఈ గ్రంథ భాండాగారాలు దిన దినం అభివృద్ధి కావడానికిగాను ప్రభుత్వం సహాయం చేసి ఈ దేశంలో చట్టం చేయ పూనుకున్నారు. దీనికి ప్రజలలో ఒకవిధమైన అసంతృప్తి ఉన్నది. ప్రజలను విడిచిపెట్టి ప్రభుత్వం ఏమిచేసినా అనుమానపడే పరిస్థితి దేశంలో ఉన్నందువల్ల Government library ఎందుకు అనే భావన కలిగిన వారు కూడ లేకపోలేదు. ముఖ్యంగా ఈ సందర్భంలో నేను ఒక్క విషయం మంత్రిగారికి చెపుతున్నాను. పూర్వకాలంలో Director of Public Instruction ఒక్కరు మాత్రమే ఉండేవారు. ఈ పొద్దు 10 మంది Directors

of Public Instruction ఉన్నారు. 11 వ వారిని ప్రత్యేకంగా గ్రంథాలయోద్యమానికి గాను వేస్తే బాగా ఉంటుంది గాని మళ్ళీ ఈ పని తీసుకుపోయి Director of Public Instruction కు యిచ్చినట్లయితే ఆ పని జరగదు. ఆ పని జరిగేదానికి వీలులేకుండా పోతుంది. Library Presidentగా ఉండి నేను అనుభవిస్తున్నాను. ఒక్క కాగితం Director of Public Instruction office కు పోతే 10 నెలలు అయినా తిరిగిరాని పరిస్థితి ఉన్నది. కాబట్టి లైబ్రరీలకు ప్రత్యేకంగా ఒక Director ను వేసి చక్కగా పనిజరిగేటట్లు చేయవలెను. ప్రజాప్రభుత్వంలో ప్రజాస్వామ్యసిద్ధాంతాలను ప్రజలలో ప్రచారం చేయడానికి పుస్తకాల కంటె పుస్తక విజ్ఞానం ప్రచారం కంటె యింకొకటి లేదు. ప్రతి గ్రంథ నిలయం కూడ సరస్వతీ మందిరం కావాలి. పూర్వం మధురలో మీనాక్షీ దేవాలయం మొదలైన పెద్దపెద్ద దేవాలయాలను కట్టించి చాలధనము సమర్పించి వాటిని విజ్ఞాన కేంద్రాలుగా చేసి, కళలు అభివృద్ధిచేసి, ఆధ్యాత్మిక ప్రచారంచేసి ఎంతమహోన్నతమైనభావాలతో చేశారో అలాగే చిన్నగ్రామంలో చిన్న గ్రంథాలయం పెట్టినప్పటికినీ అది ఒక దేవమందిరంగా, సరస్వతీ మందిరంగా భావించేటటువంటి ప్రయత్నం చేయవలెను. మనదేశంలో లక్ష్మీదేవికి దేవస్థానం కట్టినారు. పార్వతికి దేవస్థానం కట్టినారు. సరస్వతికి దేవస్థానాలు కట్టిన ప్రదేశాలు ఎక్కడో అక్కడక్కడ ఉన్నాయి. కనుక గ్రంథ నిలయమే, పుస్తక భాండాగారమే సరస్వతికి నిజమైన దేవస్థానంగా భావించేటటువంటి ప్రయత్నం ప్రజలంతా చేయవలెను. ఆంధ్రులగురించి, ఆంధ్రుల యొక్క గ్రంథాలయోద్యమాన్ని గురించి గోపాలకృష్ణయ్యగారు చెప్పినారు. స్వరాజ్యం నా జన్మహక్కు అని తిలక్ చాటినతరువాత స్వరాజ్యంతో పాటు స్వరాష్ట్రం ఉద్యమం, స్వరాష్ట్రంతో పాటు స్వభాషాభివృద్ధి ఉద్యమం నడిపి దేశంలో అన్నిచోట్ల గ్రంథాలయాలు స్థాపించి, గ్రామాలలో రాజకీయ ప్రచారంచేసిన కారణం వల్ల ఈ దినం ఆంధ్ర దేశంలో ఆ కొననుంచి ఈ కొనవరకు చూచినట్లయితే రాజకీయులలో కూడ చక్కని కవిత్వం చెప్పేవాళ్ళు, చక్కని వ్రాత వ్రాసేవాళ్ళు ఉన్నారు.

ఉదాహరణకు మనఅధ్యక్షులవారే వున్నారు. ఆయన వచనకవిత్వాన్ని చక్కగా వ్రాసి, గ్రంథాలయోద్యమంలో పాల్గొని అనేక పుస్తకములు వ్రాసి తరువాత రాజకీయోద్యమము లోనికివచ్చి గొప్పవారాయరు, వ్యవహర్త అయిన విషయం అందరికీ తెలుసు. అట్లనే అన్ని ప్రాంతాలలోకంటె ఆంధ్రప్రాంతము లోని రాజకీయవేత్తలు, విజ్ఞాన వేత్తలుగా పేరొందినవారు మొదట గ్రంథాలయాలలో చక్కగా చదువుకొని పైకివచ్చినవారే. వారి విజ్ఞానమునకు గ్రంథాలయములు ఎంతగనో తోడ్పడినవి. కనుక యీనాడు గ్రంథాలయాల అభి

వృద్ధికి ప్రభుత్వం చక్కనికృషి చేయవలసి యున్నది. ముఖ్యంగా లైబ్రరీల కొరకు ప్రత్యేకంగా ఒక **Director of Public Instruction** ను నియమించ వలసి యున్నది.

తరువాత **district library authorities** వున్నాయి. దీనికికూడా సవరణ ప్రతిపాదించారనుకుంటాను.

లైబ్రరీ సెక్రటరీకి సర్వాధికారము నివ్వవలెను. **D. E. O.** కు అధికారమిస్తే—అతనివల్లవచ్చే యిబ్బందులు మనం అనుభవిస్తున్నాం. ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. అసలు, ప్రజలకేమైనా అధికారమిస్తే దుర్వినియోగం చేస్తారేమో అనేభయం ప్రజలతరఫున ప్రజాప్రభుత్వం సాగిస్తున్న ప్రజాప్రతినిధులకు కూడా వుండడం మెచ్చుకోదగిన విషయంకాదు. కనుక **library authorities** పైన ఒక సెక్రటరీని నియమించి, ఆయనకు అధికారము లొసగినచో వారు ఎంతో ఉత్సాహముతో పనిచేసి, విజ్ఞానమును ప్రజలలో ప్రచారంచేయుటకు ప్రయత్నిస్తారు.

తరువాత—సెస్సు విషయంలో మరొకసమస్య వున్నది. సెస్సు యిప్పించే విషయం ఒక డిపార్టుమెంటు చూస్తే యింకొక డిపార్టుమెంటుకు కోసం. తరువాత—మునిసిపాలిటీలు డబ్బు వసూలు చేస్తారు. తామే ఖర్చు పెట్టుకుంటారు. కొన్ని మునిసిపాలిటీలను అడిగితే మా జీతాలకే డబ్బులేదు, మేము ఎక్కడనుండి తెచ్చిస్తాం అంటున్నారు. ఆవిధంగా గాకుండా వారు నిక్కచ్చిగా, వసూలు చేసినతరువాత ఆ సొమ్ము పంపించే విధంగా చర్య తీసుకోవలసియున్నది. గ్రంథాలయాల కొరకు ప్రజల దగ్గరనుండి, ఏమి ఎరుగని, చదువురాని ప్రజలనుండి, వసూలుచేసిన డబ్బును 5,6 సంవత్సరాలు అయినప్పటికీ యివ్వకుంటున్నారు. కనుక వారిపై తనిఖీ జరుపుతూ లైబ్రరీ డైరెక్టరుగారే నిర్బంధంగా వారినుండి వసూలు చేసుకొనే అధికారం యివ్వవలెను. మొనట మేము **Library Authorities** కు వ్రాస్తే వారు **'we have written to the I. G. of Local Administration'** అని తెలుపుతారు, ఆయనపై యింకొకాయన, ఆయనపై యింకొకాయన, యీ విధంగా 5 సంవత్సరాలనుండి డబ్బు రాని పరిస్థితులు వున్నవి. ప్రజల నుండి సెస్సు రూపంగా వసూలుచేసిన డబ్బు సద్వినియోగం అగుటకు ప్రభుత్వం తగిన బందోబస్తు చేయవలసియున్నది. ఈ ఉద్యమం చాలా అవసరమైనది. ప్రజాస్వామ్యం ఫలవంతం, కావలయునన్న, దేశం విజ్ఞానవంతం కావలయునన్న గ్రంథాలయోద్యమం బహుళ ప్రచారములోనికి రావలెను. అప్పుడే యీ పవిత్ర భాషమును అందరూ తెలుసుకొనడానికి అవకాశమేర్పడును. ఇందులో జాతి మతముల సమస్యలేదు. అన్ని పార్టీలవారు, అన్ని

కులాలవారు రావచ్చు. వారికి కావలసిన పుస్తకములు తీసుకొని చక్కగా చదువుకొనడానికి అవకాశముంటుంది. కనుక ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహించి ప్రత్యేకంగాదీనికొక డిపార్టుమెంటును సృష్టిచేసి గ్రంథాలయోద్యమానికి చక్కని ప్రచారమును కలుగజేయవలెను. ఈ ఉద్యమముయొక్క ప్రచారము ద్వారానే ప్రభుత్వములో పెద్దరికంవహించేవారిపేరు ప్రతిష్ఠలు నిలబడతాయి. కనుక వారు- చట్టముచేశాములేఅని దానిని విడిచిపెట్టివేయకుండా ఆ చట్టను ఆచరణలో సఫలప్రదమగుటకు తగు ప్రయత్నములు చేయవలసియున్నది.

తరువాతి ముఖ్యమైన విషయము- librarian శిక్షణావశ్యకత. ఎప్పుడో అవసరమైనప్పుడు, యిష్టంవచ్చినప్పుడు శిక్షణ యివ్వడానికి ఆంధ్రయూనివర్శిటీలో కొంతమందిని నియమించినారు. అలా కాకుండా ప్రతి యూనివర్శిటీలోను చదువుకొనవలయునని ఆసక్తితో వున్నవాడు చదువుకొనడానికిగాను యీ శిక్షణను బోధించే ఏర్పాట్లు చేయవలె. ఏ ఆరు నెలలో ఆ కోర్సును పెట్టవచ్చు. ఈనాడు అనేకమంది యీ ఉద్యోగానికి దరఖాస్తులు పెడుతున్నారు. కాని చాలామందికి రాజకీయపుస్తకములేవో, ఆర్థికవిషయములకు సంబంధించిన పుస్తకములేవో తెలియవు. లైబ్రరీకి అనేకమంది వస్తారు. తమకు కావలసిన పుస్తకములను అడుగుతూ వుంటారు. Librarian చక్కని దక్షతతో అక్కడవుండి వ్యవహారాన్ని కొనసాగించవలె. అందుకు ప్రతి యూనివర్శిటీలోను ఒక ఆరుమాసాల కోర్సును ఏర్పాటుచేసి శిక్షణ యిచ్చుటకు అవకాశం కల్పింపవలయునని కోరుతున్నాను. చదువుకుంటామంటే యింటినుండి డబ్బుపంపించే తలిదండ్రులనేకమంది వున్నారు. కనుక నా యీ సూచనను ఆమోదించి యువకులకనేకమందికి శిక్షణ అవకాశమును కల్పించెదరని భావిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం) : అధ్యక్షా ! ఈ బిల్లు ఈనాడు మనముందుకు రావడం ఎంతో ముదావహమైన విషయమని మనవిచేస్తున్నాను. గ్రంథాలయాలయొక్క ప్రాముఖ్యతనుగూర్చి ప్రత్యేకంగా ఇప్పుడుచెప్పవలసిన అవసరంలేదు. ఇంతకుముందు మాట్లాడిన మిత్రులు వీటి ప్రాముఖ్యాన్నిగూర్చి విశదంగా చెప్పారు. అందుచేత నేను పునశ్చరణ చేయవలసిన అవసరంలేదు.

'గ్రంథాలయాలు' అనేప్పటిక నాకేవో పూర్వస్మృతులు కలుగుతున్నాయి. ఆనాటి ప్రజా ఉద్యమాలు, జాతీయోద్యమాల పుట్టుకకుముందు మన దేశస్థితి ఎలా వుండెడిదో, వాటి పుట్టుకకు ఊత ఎలా దొరికినదో నాకప్పుడు లీలగా గుర్తుకు వస్తున్నది. మన దేశములో జాతీయోద్యమం ఒక రూపం పొందడానికి గ్రంథాలయోద్యమం కూడ చాలా తోడ్పడిందనే విషయం మనకందరకూ తెలుసు.

దాదాపు 40, 50 సంవత్సరాల క్రితం మన ఆంధ్రదేశంలో గ్రంథాలయోద్యమం బయలుదేరింది. అది జాతీయోద్యమానికి అంకురార్పణ జరుగుతున్న రోజులు. ఆ రోజుల్లో గ్రంథాలయోద్యమం దేశమంతటా ప్రచండంగా వ్యాపించినది. ఆంధ్ర, తెలంగాణాలలో ఈ ఉద్యమం ఏ విధంగా గినదిన ప్రవర్ధమానంగా పెరిగిందీ నా చిన్నతనంలో విడ్డూరంగా చూసేవాడిని అప్పుడు ఊరూరా, గ్రామగ్రామాలలో ఒక గ్రంథాలయం స్థాపించవలయుననే తహతహ విద్యార్థులలో, యువకుల్లో, ప్రజాసేవా రంగాలల్లో పనిచేసెడివారలలో ఎక్కువగా వుండెడిది. ఆ విధంగా అనేక గ్రామాలలో గ్రంథాలయాలు స్థాపించబడినవి. కొంతకాలం సక్రమంగానే నడిచినవి. కాని చాలా కాలం అవి మనజాలకపోయినవి. దరిమిలా కొన్ని కాలగర్భములో కలిసిపోయినవి. అందుకు అనేక కారణాలున్నాయి. అందులో ముఖ్యమైనది ప్రభుత్వ ప్రోత్సాహం. ప్రభుత్వ ప్రోత్సాహం అసలు లేకపోవడం వలన అవి అభివృద్ధి సందజాలకపోయినవి. గ్రంథాలయాల అభివృద్ధికి ఉత్సాహం ఒక్కటే చాలదు. డబ్బు అవసరం ఎంతోవుంది. ఇతర ప్రభుత్వ సహాయాలు ఎంతో అవసరం. కాని అలాంటి ప్రభుత్వం లేకపోవడంవల్ల ఆ ప్రభుత్వం మన దేశ శ్రేయస్సును కోరేదిగా వుండకపోవడం వలన సరియైన ప్రోత్సాహం దొరకలేదు.

మన దేశమునకు స్వాతంత్ర్యము లభించిన తరువాత ఇంత కాలానికి... కనీసం ఇంత ఆలస్యంగానైనా గ్రంథాలయాలను అభివృద్ధిచేయడానికి కృషి ప్రారంభమైనందుకు మనమందరం చాల సంతోషించాలి. తెలంగాణాలో గ్రంథాలయోద్యమం ఎట్లా జరిగినదో ఇప్పుడు మాకు జ్ఞప్తికి వస్తున్నది. గ్రంథాలయాలకు సంబంధించి ఏదైనా ఒక సభ జరుపుకోవాలంటే దానిని ప్రభుత్వం ఒక నేరంగా పరిగణించేది. అటువంటి సభలు జరుపుకోడానికి ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా అనుమతితీసుకోవాలని కొన్ని నిబంధనలు ఏర్పరచి అమలులో పెట్టారు. గ్రంథాలయాలకు సంబంధించి సమావేశం జరుపుకోవాలన్నా, ఏదైనా బహిరంగసభ జరుపుకోవాలన్నా ప్రభుత్వంనుంచి **permission** పొందడానికి గట్టి ప్రయత్నం చేయవలసివచ్చేది. 'ఇది రాజకీయోద్యమం కాదు; రాజకీయ విద్రోహం తలపెట్టుటలేదు' అనేటటువంటి విశ్వాసం, నమ్మకం ప్రభుత్వాధికారులకు కలిగించవలసివచ్చేది. అట్లా వారికి నమ్మకం కలిగితేనే **permission** దొరికేది. అటువంటి కష్టమైన పరిస్థితులలో గ్రంథాలయోద్యమం సాగించవలసివచ్చింది. మన లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు, పూజ్యులు అయిన శ్రీ మాడపాటి హనుమంతరావు గారి ఆధ్వర్యంలో గ్రంథాలయోద్యమం చాల గొప్పగా సాగింది. అప్పుడు కూడ నిర్బంధాలను గట్టిగా వ్యతిరేకిస్తూనే

ఉద్యమమును సాగించవలసివచ్చింది. ఇప్పుడు అప్పటి పరిస్థితి అంతా నాకు జ్ఞాపకం వస్తున్నది. ప్రభుత్వంచేసే నిర్బంధాలకు తట్టుకుంటూ, వాటిని ఎదిరిస్తూ అనేక గ్రంథాలయాలు స్థాపించడం జరిగింది. కొన్ని గ్రంథాలయాలు ఇప్పటికీ నడుస్తున్నాయి. కొన్ని నిలకడలేక మూలబడిపోయాయి. ఇప్పుడు అటువంటి వాటినన్నిటినీ పునరుద్ధరించడానికి కృషిజరగడం చాల అవసరం. చాలచోట్ల పుస్తకాలన్నీ మూసి తాళాలు వేయబడిన అలమారులలో బిగించబడి ఉన్నాయి. అటువంటివి గ్రామాలలో చాలా ఉన్నాయి. పట్టణాలలో కూడ ఉన్నాయి. వీటన్నింటినీ పునరుద్ధరించవలసిన అవసరం ఉన్నది. సరైన ఆర్థిక సహాయం లేకపోవడం వల్ల ఆ గ్రంథాలయాలు అభివృద్ధికావడం లేదు. వాటిని పునరుద్ధరించడం అవసరం. కాని యీబిల్లులో యీ కార్యక్రమమును సాగించుటకు అవకాశం కల్పించలేదు. ఈ విషయాలన్నింటిని cover చేయడం లేదని నాకు కొంచెం చింతగా ఉన్నది. పాత గ్రంథాలయాలను పునరుద్ధరించి, అభివృద్ధిచేసే కార్యక్రమమును యీబిల్లు cover చేసిఉన్నట్లయితే గ్రంథాలయోద్యమంలో పాల్గొన్న మావంటివారందరికీ ఉత్సాహంగా, ఆహ్లాదకరంగా ఉండేది. ఉత్సాహంతో ముందుకువచ్చి గ్రంథాలయాలను స్థాపించి అభివృద్ధి పథంలోకి తీసుకుపోయే కార్యక్రమంలో ఉత్సాహవంతమైనకృషి జరపడానికి మంచి అవకాశం ఉండేది. కాని, ఇటువంటి అవకాశం యీబిల్లులో లేదు. ఏదో కొంతవరకు బాగానే ఉన్నదనుకోండి. గ్రంథాలయాల ప్రాముఖ్యతను, ప్రాశస్త్యాన్నిగూర్చి వేరేచెప్పనక్కరలేదు. గ్రంథాలయాలు లేకుండా విద్యావ్యాప్తి అసంభవమయిన విషయం. ఏవిషయం మీదనైనా పరిపూర్ణ జ్ఞానాన్ని సంపాదించుటలో గ్రంథాలయాలు బాగా తోడ్పడతాయి. గ్రంథాలయాలు కేవలం పట్టణాలలో మాత్రమే ఉంటే సరిపోదు. ఈబిల్లులోని అవకాశాలను బట్టి పట్టణాలవరకే గ్రంథాలయాల స్థాపన పరిమితమైనట్లుగా కనబడుతోంది. ఈమధ్యన జిల్లాకేంద్రాలలో public libraries స్థాపించారు. కొన్ని తాలూకా కేంద్ర పట్టణాలలోకూడ గ్రంథాలయాలు స్థాపించారు. తాలూకా కేంద్రాలు, జిల్లాకేంద్రాలు అయిన పట్టణాలలో మాత్రమే గ్రంథాలయాలను స్థాపించినంత మాత్రాన సరిపోదు. ఈస్కీమును గ్రామాలవరకుకూడ విస్తరింపచేసి కనీసం 10 గ్రామాలకు ఒకచోటనైనా గ్రంథాలయం నెలకొల్పబడేటట్లు చేసినట్లయితే చాల బాగుంటుంది. ఇప్పటి పరిస్థితులలో గ్రామాలలోనివారికి లైబ్రరీలు అందుబాటులో లేవు. చదువుకుని, విజ్ఞానం పెంపుచేసుకుందామంటే అవకాశంలేదు. ఏదైనా ఒకవిషయంమీద study చేద్దామంటే అవకాశంలేదు. అందువల్ల దూరానఉన్న పట్టణాలకువెళ్ళి గ్రంథాలయాలలోనే కూర్చుని study చేయవలసివస్తోంది. చిన్నచిన్న విషయాలలో ఏదైనా reference కావాలన్నాకూడ పట్టణాలకు పరుగెత్తవలసి వస్తోంది. ఇదివరకు చిన్నపట్టణాలలోని

వారికిమాత్రం అవకాశాలు లేవు. కాని ఇప్పుడు **Public libraries** స్థాపించడం ద్వారా ఆ లోటు కొంత తీరుతున్నది. లైబ్రరీలు అభివృద్ధి చెందేకొలదీ లోటు తీరుతూఉంటుంది. కాని పల్లెటూళ్ళలో కూడ లైబ్రరీలు ఉంచడం చాలఅవసరం ఈ స్కీమును గ్రామాలకు విస్తరింపచేయడానికి ప్రభుత్వం పూనుకోవడం చాల అవసరం. బిల్లులో యిప్పుడులేని యీ అవకాశాన్ని కూడ కలుగచేయ అని మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రతి గ్రామంలో కూడ గ్రంథాలయం నెలకొల్పడం అవసరం. ఇప్పుడు ప్రతిగ్రామానికి పంచాయితీబోర్డులు ఉన్నాయి. పంచాయితీబోర్డుల ఆధ్వర్యంలో గ్రంథాలయాల స్థాపనకు అవకాశం ఉన్నది. పంచాయతీలకు ప్రభుత్వం గ్రాంటుగా కొంత డబ్బు ఇచ్చినట్లయితే గ్రంథాలయాల స్థాపన, సర్వీసులకు అవకాశంఉంటుంది. జిల్లా కేంద్రాలలో ఏర్పాటుచేసేటంత పెద్ద గ్రంథాలయాల మాదిరి కాకపోయినా కొన్ని పుస్తకాలతో చిన్న లైబ్రరి స్థాపించుకోవచ్చు. ఇప్పుడు అటువంటిదానికి యీ బిల్లులో అవకాశంలేదు. పంచాయితీబోర్డు స్వయంగా లైబ్రరీ నెలకొల్పుకోవచ్చును కాని వాటికి తగిన ధనం లేదు. కొన్ని పంచాయితీలకు గ్రామాలలోని పారిశుధ్యము మున్నగు సౌకర్యాలు కలుగచేయడానికి ఉన్న డబ్బు సరిపోదు. అందువల్ల గ్రంథాలయాలను స్థాపించి, పెంపుచేసుకోడానికి పంచాయితీలకు ఆర్థికంగా శక్తిలేదు. కనుక, ఈ బిల్లులో గ్రంథాలయాల స్థాపన కొరకు పంచాయితీలకు ఆర్థిక సహాయం చేయుటకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

ఇప్పుడు ప్రతి జిల్లాకు ఒక కౌన్సిలు ఏర్పాటుచేస్తున్నారు. రాష్ట్రానికి కూడ ఒక కౌన్సిలు నెలకొల్పబోతున్నారు. కాని వాటిలో గ్రంథాలయోద్యమంలో మొదటినుంచీ పాల్గొని పనిచేస్తున్నవారికి ఎక్కువ ప్రాతినిధ్యం ఉండే విధంగా చేస్తే బాగుండేది. ఈ బిల్లులో ఉన్న దానిని బట్టి అంతఎక్కువ ప్రాతినిధ్యం దొరకదనే నా అభిప్రాయం. అందువల్ల ఎక్కువ ప్రాతినిధ్యం లభించేటట్లు తగు మార్పులు చేయుటకు మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. జిల్లా కౌన్సిల్సులో గ్రంథాలయాల విషయంలో ఆసక్తి గలిగి శ్రద్ధతో కృషిచేసేవారికి ఎక్కువ అవకాశం కలిగేవిధంగా తగు మార్పులు చేయాలి. ఈ విషయాన్ని మంత్రిగారు అంగీకరించాలని కోరుతూ, అంగీకరిస్తారని విశ్వసిస్తూ నేను ఇంతటితో ముగిస్తున్నాను.

*డాక్టర్ ఆర్. అమృతరామయ్య (బందరు): అధ్యక్షా, పుస్తకభాండాగారాలను పెంపుచేయాలని ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ఉండగానే ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి **local library authorities** కు సంబంధించి ఒక బిల్లు తేబడినది. తెలంగాణాలో కూడా అటువంటి చట్టం ఉన్నది. గ్రంథాల

యాల ప్రాశస్త్యాన్నిగూర్చి నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నా ముందు మాట్లాడిన మిత్రులందరూ ఆ విషయం చెప్పారు. ఇదివరకు local library authorities తో నాకు సంబంధం ఉండడంవల్ల యీ బిల్లుద్వారా ఎక్కువ ప్రయోజనాన్ని పొందడానికి గల అవకాశాన్నిగురించి మనవిచేస్తాను.

జిల్లాలలో అనేకమంది వ్యక్తులవద్ద అనేక లైబ్రరీలలోను అనేక అపు రూపములైన పుస్తకాలున్నాయి. మరల ప్రింటు అయి వ్యాప్తిలోనికి వచ్చే అవకాశంలేని పుస్తకాలున్నాయి. ఈ రకమైన దేశసంపదను క్రోడీకరించడానికి ప్రయత్నం జరుగవలసియే యున్నది. కనీసం ఇటువంటి పుస్తకాలు ఫలానా చోట ఉన్నాయి, లభ్యం అవుతాయని చెప్పవలసిన అవసరమైనా ఉంది. ఎంతో డబ్బు ఖర్చుచేస్తేనేకాని ఎక్కువమందికి పుస్తకాలను, ఇతర పత్రికలను ఏర్పరుపలేము. మనకున్న తక్కువ డబ్బుతో తక్కువ అవకాశాలతో ఎక్కువమందికి విజ్ఞానాన్ని అందుకునే అవకాశాలు కల్పించాలనే మనం ఆశిస్తున్నాము చాలా మంది పుస్తకాలను దానంగా ఇస్తాము, ఫలానా భాండాగారాలున్నాయి, తీసుకుని నడుపవలసినదని అన్నపుడు, మొదట్లో లోకల్ లైబ్రరీ అథార్టీ ఏర్పాటు చేసినపుడు వీలులేక వదలిపెట్టవలసివచ్చింది. మన పుస్తకసంపదను వినియోగించడానికి జాగ్రత్తపరచడానికి సంపూర్ణమైన అవకాశం ఉండడం చాలా అవసరం. అదికూడా లేకపోయింది. అనేకరకాలుగా విజ్ఞానం రోజురోజుకూ పెరుగుతున్నది. వ్యవసాయం చేయడంలో అనేక క్రొత్త పద్ధతులు తెలుస్తున్నాయి. ఎరువును వాడుతున్న కొలది పంట బాగా పండుతుందని చాలామంది అభిప్రాయం. మోతాదును మించి ఎక్కువ ఎరువును వాడితే పంట తగ్గుతుందని చాలా మందికి తెలియదు. ఏదైనా మోతాదులోనే ఉండాలి, ఇంటి దీపమైనా ఉపయోగించడంబట్టి ఉంటుంది. ముద్దుపెట్టుకుంటే మీసాలు కాలుతాయని సామెత ఉన్నది. నానాటికి వృద్ధిచెందుతున్న విజ్ఞానాన్ని అందరికి అందుబాటులోనికి తెచ్చేటట్లు గ్రంథాలయాలు కొనసాగుతాయని ఆశిస్తున్నాను. చదువుకోనివారు చాలామంది ఉన్నారు, వారిలో అనేకమంది అనేక వృత్తులను చేపట్టినారు. సంఘంలో ఉన్నపుడు అనేక విషయాలను తెలుసుకుని కలిసి కట్టుగా ఉండవలసి ఉంటుంది. అది లేనినాడు సంఘంలో ఒక గగ్గోలు సుడి గుండంలా ఏర్పడుతుంది; చదువుకోని వారందరికి Visual auditory education పద్ధతులద్వారా జ్ఞానాన్ని అందించే ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఈ సౌకర్యం ముఖ్యంగా గ్రామాలకు అధికంగా ఇవ్వవలసి ఉంటుంది. ఒకనికి రిసెర్చిచేసే కోరిక ఎక్కువగా ఉంటుంది. అటువంటి వ్యక్తికి జిల్లా మొత్తం మీద రాష్ట్రం మొత్తంమీద ఫలానా పుస్తకాలు ఫలానాచోట లభిస్తాయనైనా తెలియవలసి ఉంటుంది. అందుకు సమగ్రమైన కేటలాగులు అవసరం. మన

కున్న అవకాశాలన్నిటిని సమగ్రంగా ఉపయోగించుకునే ఆస్కారం ఉండడం లేదు. పిల్లలు మనకు వారసులు. సంఘంలో వస్తున్న మార్పులు, శాస్త్ర పరిశోధనలలో వస్తున్న అభివృద్ధి వారు తెలుసుకుని, ముందుకు పోవడం అవసరం. పిల్లలకు ఇందుకు తగిన పునాదులు వేసేపద్ధతిలో గ్రంథాలయాలను కల్పించాలని నా అభిప్రాయం. వ్యవసాయం గురించికాని చేపలు పట్టడం మొదలైన ఇతర వృత్తులను గురించి కాని వివిధ ప్రాంతములలో సరకములైన పద్ధతులు చలామణి అవుతున్నవో—ఈ సమాచారమంతా అందించవలసిఉంది. ఎన్నో సెమినార్లు, చర్చలు జరుగుతున్నాయి. వాటి సారాంశము గ్రంథాలయాలలో పెడితే చాలామందికి తెలుస్తుంది. వెనుక గ్రంథాలయాలను స్థాపించు సందర్భంలో కూర్చుండుటకు బెంచీలు, పుస్తకాలు పెట్టుటకు బీరువాలు కొనడానికి పైనుంచి సాన్‌క్షన్ వచ్చేసరికి అయిదారు నెలలు పట్టేది. ఈ విషయాలన్నిటిపై శ్రద్ధతీసుకునే ఉద్యోగులు అవసరం. ఎన్నుకున్నవారుకాని ఉద్యోగులుకాని డొనేషన్సు ఇచ్చినవారుకాని పని త్వరగా జరిగేవిధంగా వ్యవహరించి రూల్సును చేయవలసి ఉంటుంది. ప్రతి కుగ్రామంలోను చదువుకునేందుకు అవకాశాలు కల్పించాలి. **Visual auditory education** పద్ధతులద్వారా విజ్ఞానాన్ని ఇవ్వడానికి అవకాశాలు కల్పించాలి. గ్రంథాలయాల ద్వారా ఇట్టి సావకాశం ఏర్పడుతుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లె): అధ్యక్షా, మొదట గ్రంథాలయోద్యమంలో శ్రద్ధతీసుకుని నడిపి తమ జీవితాలను అందుకే అంకితం చేసిన వారందరికి అభివందనలు అర్పించవలసి ఉంది. ఈ ఉద్యమంలో పాల్గొని అందుకే తమ సర్వస్వమూ ధారవోసిన వారి ఆలోచనలకు రూపకల్పన చేసిన విద్యామంత్రికి కూడా అభివందనములు తెలుపవలసి ఉంటుంది. అందరికి సంబంధించిన ఈ విషయంపై బిల్లును తీసుకురావడం ముదావహమైన విషయము. ఇటువంటి శాసనం చేయునపుడు మొదటి ప్రయత్నం కనుక సెలక్టు కమిటీకి పంపి అందరి అభిప్రాయాలను తెలుసుకుని ఇందు పొందుపరచ ప్రయత్నించడానికి విద్యామంత్రిగారు అంగీకరిస్తే మంచిదని అభిప్రాయపడుతున్నాను. బిల్లు ప్రకారం **twin cities** కు ఒక కమిటీ, ప్రతి జిల్లాకు ఒక **local library authority** నిర్మాణం చేస్తారు. ఇందువల్ల ఇపుడు జరుగుతున్న లోపమే ఇకముందూ జరుగుతుంది పట్టణాలలో లైబ్రరీలు అవసరమే. ప్రతి వార్డుకు ఒక లైబ్రరీ ఉంటే మంచిదే. అయితే గ్రామాలకు గ్రంథాలయాల **service** ఇవ్వడం కష్టంగా ఉంది. అన్ని గ్రామాలలోను గ్రంథాలయాలను స్థాపించినా స్థాపించకపోయినా వాటివల్ల వచ్చే ఉపయోగం వారికి అందచేయాలంటే బ్లాక్ లెవెలులో ఒక లోకల్ లైబ్రరీ అథారిటీ ఉంచితే, ఒక

కేంద్ర లైబ్రరీని స్థాపించి circulation library ని ఏర్పాటుచేస్తే అన్ని గ్రామాలకు కాకపోయినా కేంద్రంగాఉన్న గ్రామాలకైనా సర్వీసు ఇవ్వడానికి వీలుంటుంది. బ్లాకు లెవెలులో లోకల్ లైబ్రరీ అథార్టీని పెట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను. నిర్వహణకోసమై అనేక రకాలైన సెస్సులను ప్రభుత్వం విధిస్తోంది. గ్రంథాలయాలకొరకే కాబట్టి డబ్బు యివ్వడానికి ఏవిధమూ వెనుదీయ నవసరంలేదు. కాని వచ్చే డబ్బును సద్వినియోగం చేయవలసి ఉంది. సాధారణంగా గ్రంథాలయాలలో ఉండే గ్రంథాలను చూస్తే ప్రజలలో ఒక భాగానికి మాత్రమే అవి ఉపయోగపడేటట్లు కనిపిస్తుంది

కథలు, కావ్యాలు అవసరమే. గ్రంథాలయాలలో అక్కడికి వచ్చేవారికి ప్రాథమికంగా శ్రద్ధ కలుగజేయాలంటే కథలు, కావ్యాలు అవసరమే. Academic గా ఉన్న పుస్తకాలు అక్కడ ఉంటున్నాయి. కాని వ్యవసాయమునకు సంబంధించిగాని పరిశ్రమలకు సంబంధించిగానీ technical matters కు సంబంధించి గాని పుస్తకాలు ఏ లైబ్రరీలలోను లేవు, ఇది చాలా చింతించవలసిన విషయము. అధికాహారోత్పత్తి చేయాలంటున్నాము. గృహ పరిశ్రమలను అభివృద్ధి చేయాలంటున్నాము కాని ప్రజలకు మనం అందజేస్తున్న సలహాలు ఏమిటని చూసుకున్నప్పుడు ఏ విధముగా అందజేయగలము ? పత్రికలద్వారా పూర్తిగా అందజేయడము కాదు. గ్రంథాలయాలపైనా అందజేయవచ్చు, కాని ప్రతివారు ప్రతి గ్రంథం కొనలేరు. వ్యవసాయానికి సంబంధించిన, పరిశ్రమలకు సంబంధించిన గ్రంథాలు అందులో లేకపోతే పరిశ్రమల financial implications అనగా ఏ పరిశ్రమకు ఎంత ఆదాయము వస్తుంది, దానికి ఎంత డబ్బు కావాలి అనే వివరాలు తెలిపే గ్రంథాలు గ్రంథాలయాలలో లేకపోతే చదువుకున్నవారికి ఉత్సాహముకలిగి పరిశ్రమలను స్థాపిద్దామని వ్యవసాయమును అభివృద్ధి చేద్దామని వారికి ఎలా ఉంటుంది చెప్పండి. అందుచేత వ్యవసాయమునకు సాహిత్యమునకు సంబంధించిన పుస్తకాలు, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయములలో తప్పనిసరిగా ఉండాలని సర్ణయిస్తేతప్ప లైబ్రరీలు మన పురోభివృద్ధికి వ్యవసాయ అభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధికి మనకు కావలసిన పరిజ్ఞానాన్ని యివ్వవు. కనుక యిలాంటి ప్రయత్నము చేయాలి. లైబ్రరీలు అంటే సాధారణముగా అచ్చు అవుతున్న పుస్తకాలు అని భావిస్తున్నారు. ఇంతకంటే కూడా లైబ్రరీయనులకని ఎక్కువ ఉన్నది. చుట్టుప్రక్కలనున్న తాళపత్ర గ్రంథాలు, అముద్రిత గ్రంథాలు సేకరించి లైబ్రరీలలో పెడితే తప్పనిసరిగా చాలా విలువగా ఉంటుంది. ఈనాడు తంజావూరు సరస్వతీమహాల్ లైబ్రరీలో అముద్రిత గ్రంథాలను ఎక్కువగా సేకరణ చేశారు. మదరాసు గ్రంథాలయములో అముద్రిత గ్రంథాలు చాలా తెచ్చి

పెట్టుకున్నారు. ఆ విధముగానే ఈ గ్రంథాలయాలలో కూడా యీనాడు గ్రామాలలో గాని పట్టణాలలో గాని అటుకులమీద పెట్టెల అడుగున కుండల లోపల ఉండి పాడై పోతున్న రామాయణము, మహాభారతము, స్థానిక గ్రంథ కర్తలు వ్రాసిన గ్రంథాలు, కావ్యాలు, పద్యాలు, గేయాలు, జానపద గేయాలు, యిలాంటి వాటితోపాటు వైద్యానికి సంబంధించిన, పశువైద్యానికి సంబంధించిన గ్రంథాలు, ఇతర శాస్త్రాలకు సంబంధించిన గ్రంథాలను సేకరించాలి. అముద్రిత గ్రంథాలలో విలువైనవి ఉన్నాయి. అగస్త్యులు జలాగర్భ శాస్త్రము వ్రాసినారట. భూగర్భ శాస్త్రము గురించి విన్నాము. అదేవిధముగ జలము ఎలా ఉంటుంది, ఎంత లోతులో ఉంటుంది, ఎక్కడ త్రవ్వితే నీరు వస్తుంది, ఒక పొర ఎంతదూరంలో ఉంటుంది, ఎన్ని అడుగులలో నీరు ఉంటుంది మొన్నగు విషయాల గురించి జలాగర్భ శాస్త్రములో వ్రాశారు. అది అముద్రిత తాళపత్ర గ్రంథము ఎక్కడో మారుమూల గ్రామములలో ఉందని విన్నాను. దీని కోసము ప్రయత్నముచేసి, అముద్రిత గ్రంథాలను తాళపత్ర గ్రంథాలను సేకరించి లైబ్రరీలో పెడితే వాటిని ముద్రించాలని ఆశ, ఉత్సాహము గల ప్రభుత్వము గాని యితరులు గాని వాటిని ముద్రించి వాటిద్వారా దేశములో ప్రచారము చేయడానికి వీలుంటుంది. అలాంటి ప్రయత్నము కూడ చేయాలని కోరుచున్నాను.

*శ్రీమతి వై. సీతాకుమారి (బన్సువాడా): అధ్యక్షా, గ్రంథాలయోద్యమము ఆంధ్రదేశానికి ప్రత్యేక విశిష్టత కలిగి ఉన్నది. అంటే భారతదేశములో రాజకీయ పోరాటము అనేకరకాల ఉద్యమాలతో ప్రారంభమయినది; సోదర సభ్యులు చెప్పినట్లుగా మన ఆంధ్రదేశములో మాత్రము గ్రంథాలయ ఉద్యమముతో ప్రారంభము కావడము గమనించవలసిన విషయము. ముఖ్యంగా తెలంగాణాలో మారు చారిత్రక ప్రసిద్ధమైన గస్తీనిషాన్ అనగా 53 వ నంబరు సర్క్యులరు మా ప్రజలకు నోరు కదల్చడానికి వీలులేని స్థితి కలుగజేసింది. అప్పుడు తీగమాదిరిగ దొరికిన గ్రంథాలయోద్యమమును పట్టుకుని ప్రతి చిన్న గ్రామములోను ఒక లైబ్రరీని స్థాపించుకొన్నాము. ప్రజలు సమావేశము కావడానికి వీలు కలిగింది. గ్రంథాలయములను అనేక ఉద్యమాలకు, సంస్కృతులకు కూడలిపట్టుగా భావించి దానివల్ల ప్రజలలో సంస్కృతిని పెంపొందింపచేసుకొన్నాము. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు 1943 వ సంవత్సరములో అనుకుంటా, సింగరేణిలో అఖిలాంధ్ర గ్రంథాలయ సమావేశంలో తెలంగాణా ఆంధ్రదేశానికి ఒక సమావేశాన్ని కల్పించి యీనాడు విశాలాంధ్ర సన్నివేశానికి ఒక పునాదిరాయి ఆరోజు వేయడము జరిగింది. అప్పటినుంచి ఉభయులము రాష్ట్రములో కలిసికొని

యీరోజు ఏకీభావానికి రాగలిగాము. ఆనాడు ప్రజలలో చాలా విస్తృతమయిన జాతీయభావాలు వెల్లువికినప్పుడు సముద్రములో కొట్టుకొనిపోయే వానికి కర్రముక్క దొరికినట్లు దొరికిన గ్రంథాలయోద్యమాన్ని పట్టుకుని ఆదర్శముగా వినియోగించుకుంటూ ఉండేవారము. ప్రజలలో ఆ ఉద్రేకాలు తగ్గినాయి. కాని ఇప్పుడు గ్రంథాలయాలను నిరుత్సాహపరచడానికి వీలులేదు. జాతి సజీవముగా ఉండాలంటే గ్రంథాలయాలు సజీవముగా ఉండాలి. గ్రంథాలయాలు ఉన్నప్పుడు సంస్కృతి సజీవముగా ఉండి జాతి సరిగ్గా నిలబడి ఉంటుంది. మనకు ఎంత సంపదలు, ఎన్ని పరిశ్రమలు అభివృద్ధి చెందినప్పటికి ప్రజలలో విజ్ఞానము లేకపోతే నిర్ప్రాణమైపోయిన, నిర్జీవమైనజాతి నామమాత్ర అవశేషమై పోతుంది. అందుచేత వివిధ గ్రామాలలో వివిధ సంఘాల ద్వారా ఏర్పడిన గ్రంథాలయాలను ప్రోత్సాహపరచడము ప్రభుత్వము తమ యొక్క ఆదర్శముగా తీసుకోవాలి. మన దగ్గర పెద్దపెద్ద గ్రంథాలయాలు చాలా ఉన్నాయి: ప్రజల పోషణవల్ల చాలా కాలంనుంచి స్థాపించబడ్డాయి. ప్రభుత్వము వాటిని సమగ్రమైన విచారణచేసి వాటికి శాశ్వతమైనజీవనాధారము కల్పించి కాపాడవలసి ఉంటుంది. అనేక ముఖ్యమైన శాఖలున్నాయి. మహిళా సంఘాలు స్త్రీలకోసము ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న గ్రంథాలయాలున్నాయి. బాలల సంఘాలు ప్రత్యేకంగా ఏర్పరచుకున్న గ్రంథాలయాలున్నాయి. వాటిని ప్రభుత్వము తమ పోషణక్రింద తీసుకుని సమగ్రమైన ఆధారాలు కల్పించవలసి ఉంటుంది, పంచాయితీ సమితులు వచ్చినాయి. వీళ్లు చాలా విషయాలకు ప్రజలను ప్రోత్సాహపరచవలసి ఉంటుంది. ముఖ్యంగా గ్రంథాలయాలను వారు తీసుకునేటట్లు ప్రభుత్వము వారిని ప్రోత్సాహ పరచవలసి ఉంటుంది. ఎందుకంటే గ్రంథాలయాలు ఎందుకని వారు అనుకోవచ్చు. కాని అవిద్యావంతులైన మనదేశస్థులలో ప్రతివారు చదువుకోవడం చాలా కష్టము. మనదేశములోని ప్రజలలో చదివే అభిలాష చాల ఎక్కువగా ఉంది. కాని మనది బీదదేశము కనుక ప్రతివారూ సొంతముగా గ్రంథాలను కొనుక్కోలేరు. కాబట్టి ప్రభుత్వము గ్రంథాలయాలను ప్రోత్సహించడము తమ ఉద్దేశముగా పెట్టుకోవాలి. ప్రభుత్వము కొంత ధనాన్ని కేటాయిస్తున్నది. అవి లైబ్రరీలకు అందడములేదు, జాప్యము జరుగుచున్నదని సాధారణముగ ప్రజానాయకులు చెబుతూఉంటారు. దానికొరకే శ్రీ కల్లూరి సుబ్బారావుగారు చెప్పినట్లు ఒక ప్రత్యేక అధికారిని లైబ్రరీలకోసము ఏర్పరచినట్లయితే జాప్యము జరగడము తగ్గుతుందని నేను అనుకుంటాను, వీరు సమగ్రమైన విచారణ జరిపి ఎక్కడ గ్రంథాలయాలున్నాయి, ఎక్కడ లేవు, లేనిచోట్ల ఎందుకులేవు అనే అంశాలను విచారణ చేయించవలసి ఉంటుంది. ఒకానొకప్పుడు జాతీయోద్యము వలన యువకులకు చేతినిండా పని ఉండేది. చెడ్డఅలవాట్లు లేకుండా ఉద్యమాలు

కాపాడుతూ ఉండేవి. ఇప్పుడు ఉద్యమములు లేవు. క్రొత్తగా పనిలేనితనము వచ్చినది. అటువంటివారు ప్రతి ఊరిలోను గ్రంథాలయములను స్థాపించుటలో ప్రోత్సాహపరచి జాతీయభావాన్ని పెంపొందించాలి. ప్రతి గ్రామములోను ఒక గ్రంథాలయము ఉండేటట్లు చూడవలెనని గ్రామాధికారులకు ప్రభుత్వం ఆదేశము యివ్వాలని కోరుతున్నాను. ప్రాచీన కాలంలో ప్రతి దేవాలయములో అనుబంధముగా ఒక పౌరాణికుడిని నియమించి ఉత్తమగ్రంథాలను పఠింపించి ప్రచారము చేస్తూ ఉండేవారు. అదేవిధముగా ప్రతి నగరములోను, ప్రతి చిన్న ఊరిలోను ఉండే సంస్థలకు, సంఘాలకు అనుబంధముగా ఒక గ్రంథాలయము నిర్బంధముగా (**compulsory**) గా ఉండేటట్లు విచారణ చేయవలసి ఉంటుంది.

ప్రభుత్వము వాటికి తగినంత ధనసహాయము చేయవలసి వుంటుంది. వారు సగము ధనము యిచ్చుకొంటే ప్రభుత్వము సగము ధనము యిస్తుందని బిల్లులో వుండివుంటుంది. నేను బిల్లును సమగ్రముగా చదువలేదు. పిల్లల గ్రంథాలయాల కెక్కువ సహాయము చేసి వారి విజ్ఞానాన్ని పెంపొందించవలసి యున్నది. ఈ గ్రంథాలయాలలో నవలలే కాకుండా మంచిమంచి పుస్తకములుంచితే బాగుంటుంది. అందుకు వారు కొనే పుస్తకాల లిస్టును ప్రభుత్వానికి పంపమని, ప్రభుత్వము ఆమోదించిన వాటికి సహాయము చేసిన బాగుంటుంది. భారతము, భాగవతము, రామాయణము మొదలగు నుత్తమ గ్రంథాలను వుంచవలయును. ఊళ్ళో వున్న ఒక్క లైబ్రరీలోనైన ఇటువంటి ఉత్తమ గ్రంథాలుంటే పండితుల కుపయోగపడుతవి. ఈ విషయాలన్నీ ప్రభుత్వదృష్టికి తెస్తూ దీన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

*శ్రీ బసవ మానయ్య : ఈ బిల్లు తెలంగాణాప్రాంతానికి చాలా సంతోషకరమైనది. ఇది ఒక విమోచన దినమనుకోవచ్చును, హైదరాబాదు ప్రాంతములో గ్రంథాలయ ఉద్యమములో కృషిచేసిన వారు శ్రీ సురవరము ప్రతాపరెడ్డి, శ్రీ మాడపాటి హనుమంతరావు. శ్రీ కొత్వాల వెంకటరామారెడ్డి, శ్రీ ఎం. నరసింగరావు. ఈనాడు మన మంత్రిగానున్న నర్సింగరావుగారే ఆనాడు రయ్యత్ పత్రిక నడిపిస్తూ ప్రభుత్వాన్నెదుర్కొన్న వీరనరసింహము, శ్రీ బి. రామకృష్ణరావుగారు, శ్రీ రావి నారాయణరెడ్డిగారు, శ్రీమతి సీతాకుమారి గారు. వీరంతా 1932-35 సం.లలో తెలంగాణా ప్రాంతములో లైబ్రరీల గూర్చి ప్రయత్నము చేశారు. మహారాష్ట్ర ప్రాంతానికి శ్రీ వామన్ నాయక్ గారు, కేశవరావు గోరక్షేగారు, కర్ణాటక ప్రాంతానికి శ్రీ రామాచారిగారు సేవచేశారు. ఆ కాలములో శ్రీ సి. రాజులసంద్ తిరుమల్జీ ఆ ఉద్యమాన్ని బలపరిచారు. తెలంగాణా ప్రాంతములో లైబ్రరీ ఉద్యమాన్ని నడిపించడమంటే ఆ కాలపు పరిస్థితులను బట్టి ఒక రణదుందుభిగా ప్రభుత్వ మాలోచించింది.

నిరంకుశ నైజాము ప్రభుత్వము ఈ గ్రంథాలయాలు ఒక పెద్ద యంత్రమని ఆ ఉద్యమమే ప్రభుత్వమును బోల్తాకొట్టించగలదని భయముతో వుండెడిది. గస్తీనిషాన్ 58 క్రింద హైదరాబాద్ ప్రభుత్వపు పోలీసు పటేళ్ళకు సబ్ ఇనస్పెక్టర్లకు, డి. ఐ జి. లకు గస్తీవుండేది. వారు ఏగ్రామానికి, పోయినా అక్కడెన్ని గ్రంథాలయాలున్నవి. అధ్యక్ష, కార్యదర్శులెవరు ఏ పుస్తకాలున్నవి. అనే సమాచారమును సేకరించుటే వారిపనిగా వుండెడిది. పోలీసులకున్న రిపోర్టరుజీమ్ అనే రిజిష్టరులో ఒక column వుండేది. ఆ column లో ఈ గ్రంథాలయాలకు సంబంధించిన సమాచారము note చేసెడివారు మనకు స్వతంత్రము వచ్చినతరువాత ఆ యిబ్బందులన్నీ తొలగి పోయినవి. హైదరాబాద్ స్టేటులో స్వతంత్రానికి కారణము ఈగ్రంథాల యోద్యమమేనని చెప్పవచ్చును. ప్రజలలో ఒక నూతన రాజకీయ చైతన్యము ఏర్పడింది ఈనాడు ఆగ్రంథాలయోద్యమమే ఒక సమగ్రబిల్లు రూపకముగా తీసుకొని వస్తున్నారు. అంటే అది సంపూర్ణమైనదని అనలేక పోయినా కొంతవరకు సంతోషము కలిగించవలసి వుంది. ఆంధ్ర ప్రాంతములో 2 లక్షల 50 వేల రూపాయలు, తెలంగాణా ప్రాంతములో 30 వేల రూపాయలు వసూలుచేసి, ప్రభుత్వము ఒకలక్ష ఇరవై అయిదువేల రూపాయలిచ్చి ఒక ఉద్యమాన్ని నడిపించడానికి తలపెట్టింది. అది సరిపోదు, ఈ గ్రంథాలయాలను తాలూకాలకు లేక జిల్లాలకు పరిమితముచేస్తే చాలదు. ఉదాహరణకు మనము ఒక బొంమను నిలబెట్టి దాని ఏ అంగము సౌందర్యముగా ఉందని అడిగితే చెప్పలేము తోక అందముగా వుందా లేక పళ్ళు అందముగా నున్నవా లేక కళ్ళు అందముగా నున్నవా అంటే చెప్పలేము. అదేవిధముగా ఒక్క డి ఇ ఓ. ను జిల్లాలోని అన్ని లైబ్రరీలను విజిట్ చేయమంటే సాధ్యమైన పనికాదు. మొత్తము స్కూల్సు అన్నీ చూడడానికే అతనికి సమయము సరిపోదు. కాన ప్రభుత్వము సమగ్రమైన పథక మాలోచించి, పంచాయితీ వున్న ప్రతి చిన్న గ్రామములోను ఒక గ్రంథాలయమును ఏర్పాటు చేయాలి. గ్రామానికి స్కూలెంత యవసరమో గ్రంథాలయమంత ముఖ్యము. నీటి సౌకర్యము, విద్యాసౌకర్యము బ్యాంకింగు సౌకర్యము లేనటువంటి గ్రామానికి పోకూడదని క్షేమనగారు చెప్పారు. ఈ విషయాన్ని దృష్టియందుంచుకొని ప్రతి గ్రామానికి స్కూలుతోపాటు ఒక గ్రంథాలయాన్ని కూడ నెలకొల్పాలని కోరుతూ ఈ సమయ మిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

*శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావు: అధ్యక్షా, గ్రంథాలయాల నిర్వహణకు సంబంధించిన బిల్లును తీసుకొని వచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. *

అయితే ఈ సందర్భములో 2 విషయాలు మనవిచేయవలసి వున్నది. ఇక్కడ రెండు రకాల లైబ్రరీ అథారిటీస్ కనుపిస్తున్నవి. ఒకటి స్టేటు లైబ్రరీ అథారిటీ మరొకటి లోకల్ లైబ్రరీ అథారిటీ. కాని వాటి కాన్‌స్టిట్యూషన్‌లో మాత్రము భేదము కనిపిస్తున్నది. స్టేటు లైబ్రరీ అథారిటీకి అథారిటీ అని అనడము లేదు. దానిని కమిటీ అంటున్నారు. దాని క్రింద క్లాజు చూస్తే, ఆ కమిటీకి ప్రభుత్వమే సలహాయిచ్చేదిగా కనుపిస్తోంది. లోకల్ లైబ్రరీ అథారిటీస్‌కి వున్నన్ని పవర్సు కూడ ఈ స్టేటు లైబ్రరీ అథారిటీస్ కిచ్చినట్లు కనుపించడము లేదు. మనము చాల Statutory ను ఏర్పాటు చేసుకొంటున్నాము. విలేజి ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డును స్టేట్యుటరీ బోర్డుగా ఏర్పాటు చేసుకొన్నాము. అలాగే లైబ్రరీ అథారిటీనికూడా ఒక స్టేట్యుటరీ బాడీగా ఏర్పాటు చేసుకొంటే బాగుంటుంది. కాని స్టేటు లైబ్రరీని మటుకు స్టేట్యుటరీ బాడీగా కాకుండా వుంచి దానికి ఎక్స్-అఫీషియో మెంబర్లను నామినేట్ చేయడము దానికి ప్రభుత్వమే సలహాయివ్వడము మాత్రము చూస్తే ఆశ్చర్యముగా వుంది. ఈ విషయాన్ని ప్రభుత్వము తిరిగి ఆలోచించిన సవ్యముగా వుంటుందని అనుకొంటున్నాను. లోకల్ అథారిటీస్‌కి వున్న పవర్సును ఇదమిద్ధముగా డిఫైను చేశారు. అందునిమిత్తం ప్రత్యేకముగా ఒక సెక్షను తెచ్చారు లోకల్ లైబ్రరీ అథారిటీస్‌కి స్పెసిఫిక్‌గా పవర్సు డిఫైన్‌చేసి వాటిని అవే చలాయించాలంటూ. స్టేటు లైబ్రరీ కమిటీకిమాత్రం ప్రభుత్వము నిర్దేశించిన అధికారాలను ప్రభుత్వమే చలాయించాలనిచెప్పడ మేమిటో అర్థము కాకుండావున్నది అందుచేత State Library Authorities కి కూడ ఇదమిద్ధముగా పవర్సును డిఫైన్‌చేయవలెనని కోరుతున్నాను. ఈ లైబ్రరీ అథారిటీస్‌కి రావలసిన సభ్యుల విషయములో ఇంకొక విషయమును మనవిచేయవలసివున్నది. M. L. A. లకు సంబంధించినంతవరకు శాసన సభ నుంచి ఇద్దరు మెంబర్లను ఎన్నుకోవచ్చునన్నారు. అంటే ఒక ప్రక్క principle of election ను ప్రభుత్వం అంగీకరించింది కాని ఈ principle ను మిగతా చోట్ల కెందుకు extend చేయరో నాకర్థము కాకుండావున్నది. మునిసిపల్ కౌన్సిల్సు నుండి 'two persons nominated from this Municipal Councils అని చెప్పబడింది. మునిసిపల్ కౌన్సిళ్ళన్నీ constitute అయివున్నాయి. వాళ్ళ సభ్యులిద్దరిని వాళ్లే elect చేసుకొనడాని కెందు కవకాశమివ్వరో నా కర్థముకాకుండా వుంది. తరువాత యూనివర్సిటీ సిండికేటు వుంది. అక్కడకూడ specified strength వుంది. అక్కడ నుంచి సభ్యులను elect చేసుకొనడానికి అవకాశమును యిచ్చినప్పుడు మునిసిపల్ కౌన్సిళ్ళ నుంచికూడ లైబ్రరీ అథారిటీస్‌కి సభ్యులను ఎన్నికద్వారా తీసుకొని రావడానికి ఎందుకు అవకాశం కల్పించలేదని అడుగుతున్నాను. పంచాయితీల నుంచి nominate చేయాలన్నారు. అన్నిచోట్ల పంచాయితీ అసోషియే

షన్సు వున్నవి. పంచాయితీ సమితులు వచ్చినవి. కొన్ని లైబ్రరీలకు ఆ అసోసియేషన్సు నుంచి ప్రాతినిధ్య మిస్తున్నాము. ఆ అసోసియేషన్‌లో ఇంతమంది మెంబర్లని వుండి ఒక ఆర్గనైజేషన్‌గా వున్నచోట దాని తరఫున రావలసిన ప్రతినిధులను ఎన్నుకొనే హక్కు ఆ అసోసియేషన్‌కు యిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. డైరక్టరు ఆఫ్ లైబ్రరీస్ దీనిలో సర్వాధికారిగా కనుపిస్తున్నాడు. వీరిని State Library Committee లో మాత్రం ఒక సాధారణ member గా పెట్టుకు వున్నట్లు చూపించారు. మొత్తము నిజానికి అక్టునంతను enforce చేయడానికి పవర్సును యీ డైరెక్టరుగారికే యిచ్చినట్లు స్పష్టంగా కనుపిస్తోంది. ఆయన ex-Officio member. Grant-in-aid ను యివ్వడానికి libraries అన్నిటిని supervise చేయడానికి, local library authorities. pass చేసిన bye-laws ను రద్దుచేయడానికి యీ డైరెక్టరు కధికారమిచ్చారు అలా చేసేకంటే State Library Committee ని State Library Authority గా రూపొందించి దానికి ఈ డైరక్టరును సెక్రటరీగా నియమించిన బాగుంటుంది, జిల్లా పరిషత్తులలో యిది వరకు జిల్లా ప్లానింగు ఆఫీసరుగావున్న ఆయన జిల్లా పరిషత్తుకు సెక్రటరీగా వుండి, పరిషత్తు పాస్ చేసిన తీర్మానాలను అమలుపరచడానికి ఎలా నిర్దేశించినామో అదేవిధముగా డైరెక్టరును కూడ State Library Authority కి సెక్రటరీగా వుండి అది పాస్ చేసిన తీర్మానాలను అమలు జరపాలని నిర్దేశిస్తే, అధికారాలిస్తే బాగుంటుంది. లేకపోతే ఒకప్రక్క State Library Committee లో మెంబరుగాను, మరోప్రక్క దాని తీర్మానాలను అమలుపరచుటలోను యీ డైరెక్టరు dual capacity తో వ్యవహరించవలసివస్తుందని, అది మంచి సాంప్రదాయం కాదని భావిస్తున్నాను. బిల్లులో Local Library Authorities ను supercede చేయడానికి provision పెట్టారు. రాజకీయాలకు సంబంధమున్న వ్యవస్థలు, రాజకీయ కారణాలచేత సరిగానిర్వహించుట లేదనే సాకుతో అట్టి సంస్థలను భయమున్నపుడు సూపర్ సీడ్ చేయడానికి powers ను తీసుకొంటేబాగుంటుంది. కాని కేవలం విద్యకు సంబంధించిన సంస్థలను సూపర్ సీడ్ చేయవలసిన అవసర మెందుకొస్తుందో అర్థంకాకుండా వున్నది. 3 సంవత్సరముల కాలములోను సూపర్ సీడ్ చేయవలసిన అవసర మెందుకువస్తుందో అంతకంటే అర్థముకాకుండా వున్నది. కాబట్టి supercession కు సంబంధించిన ప్రొవిజను తొలగించినా బాధలేదని అనుకొంటాను. పంచాయితీ సమితులకు జిల్లాపరిషత్తులకు సంబంధించిన బిల్లును పాస్ చేసుకొన్నపుడు, ఆయా కమిటీలకు అటెండయిన సభ్యులకు ఏ విధముగా అలవెన్సు లివ్వాలో బిల్లులోనే స్పష్టముగా నిర్దేశించాము. The members of the Zilla Parishads or Panchayat Samithis may be paid such allowances

as may be prescribed. ఏ విధముగా యివ్వవలెననే అధికారాన్ని ప్రభుత్వ ముంచుకొని, ఆ విధముగా యివ్వడాని కధికారాన్ని మట్టుకు act లో రూపొందించుకొన్నాము. ఈ బిల్లుద్వారా కాకుండా statutory committee Authorities ను ఏర్పాటు చేస్తున్నారు. ఆ కమిటీలకు అథారిటీలకు హాజరయ్యే మెంబర్లకు అలవెన్సు లేవిధముగా యివ్వాలని వేరే జి. ఒ ను పాస్ చేసేదానికంటె ఈ బిల్లులోనే రూపొందించుకుంటే, బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. లోకల్ లైబ్రరీ అథారిటీస్‌కి రెవిన్యూ డివిజన్‌నుంచిఇద్దరు మెంబర్లను తీసుకొనవచ్చునన్నారు. ముందుమ ందు రెవిన్యూ డివిజన్లు ఉండవేమో ననుకొంటున్నాను. ఒక్కొక్కజిల్లాలో 3, 4 రెవెన్యూ డివిజన్లకంటె ఎక్కువుండవు. సాధారణముగా 3 వుంటాయి. అనగా మొత్తం 28 మెంబర్లలో 6 నుంచి 8 మెంబర్లవరకు రెవెన్యూ డివిజన్లనుండి జిల్లాలైబ్రరీ అథారిటీకి రావచ్చునన్నమాట అయితే యిప్పుడు జిల్లాఅంతకు ప్రాతినిధ్యము వహించే జిల్లాపరిషత్తులు వచ్చినవి. కనుక ఆయా సభ్యులను జిల్లాపరిషత్తువారే యెన్నుకొనడాని కవకాశమిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. ఈ విషయాన్ని గమనించి స్టేటు లైబ్రరీ అథారిటీగా రూపొందించి, దానిని స్టేట్యూటరీ కమిటీగా ఏర్పాటుచేసి, ఆ డైరెక్టరును దానికి సెక్రటరీగామార్చి, ఆ రెండింటి కార్యక్రమాలను సమన్వయము చేయడానికి ఈచట్టాన్ని పరిశీలనం చేయడానికనువుగా యీబిల్లును జాయింటు సెలక్టుకమిటీకి పంపాలనే వావిలాల గోపాల కృష్ణయ్యగారి తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

*శ్రీ యమ్. నాగిరెడ్డి: చాలమంది సభ్యులు గ్రంథాలయ అవసరాల గురించి చెప్పారు. ఈ గ్రంథాలయాల స్థాపనలో పంచాయితీ లెదుర్కొంటున్న యిబ్బందులను తమదృష్టికి తీసుకొనిరావాలని నాఉద్దేశ్యము. పంచాయితీలు ఇళ్ళపన్నుతోపాటు లైబ్రరీసెస్సును వసూలుచేయాలి. రూపాయికి 6 పైసలు వసూలు చేస్తున్నారు. ఆధనమును గ్రామములోని లైబ్రరీకి వుపయోగించుకొనడానికి వీలులేకుండా లైబ్రరీ అథారటీస్ కివ్వాలని అంటున్నారు. అక్కడ లైబ్రరీలు పెట్టుకొంటే పెట్టుకొనండి లేకపోతే లేదనేవిధముగా చెపుతూవుండడము జరుగుతోంది. ఉదాహరణకు మాపంచాయితీకి నేను ప్రెసిడెంటుగా 1953 సం. నుంచి వుంటున్నాను. ఇప్పుడు నాలుగువేల రూపాయల విలువ కలిగిన పుస్తకాలతో అక్కడ లైబ్రరీవున్నది. లోకల్ అథారటీస్ లైబ్రరీ పెట్టడానికి వీలులేకపోయినా మేము పెట్టుకొన్నాము.

మాపంచాయతీలో లైబ్రరీసెస్సుగా వసూలు చేసినడబ్బును మేము వాడుకొనడానికి వీలులేదని చెప్పి, ఆ డబ్బును లోకల్ లైబ్రరీ అథారిటీకి కట్టమంటున్నారు. ఆ గ్రామములో లైబ్రరీ పెట్టకుండావుంటే లోకల్ అథారిటీస్‌కి

కట్టమని చెప్పవచ్చు. అక్కడ లైబ్రరీ వున్నప్పుడు కూడ వాళ్ళు వసూలు చేసుకొనే డబ్బును లోకల్ అథారిటీస్‌కి కట్టమని అడగడము జరుగుతోంది. దీని వలన వారి కవకాశము లేకుండా పోతోంది. ఆ డబ్బును పంచాయితీలు వినియోగించుకొనే అవకాశము కల్పించాలి. పుస్తకాలు కొనడానికి కొంత గ్రాంటు ప్రభుత్వమిస్తుంది. గవర్నమెంటు **prescribe** చేసిన పుస్తకాలను వారి **permission** తో కొనాలి. లైబ్రరీలు తమ డబ్బుతోనే కొనుక్కొనే టప్పుడు ఈ పుస్తకాల లిస్టును డి. ఇ. ఒ. కు పంపించాలి. ఆ పుస్తకాల లిస్టును అప్రూవ్ చేయమని డి. ఇ. ఒ. కు వ్రాస్తే గవర్నమెంటు గ్రాంటు ఇవ్వడము లేదు కాబట్టి మేము **approve** చేయవలసిన పనిలేదని డి. ఇ. ఒ. గారు అంటారు. డి. ఇ. ఒ. యొక్క అప్రూవల్ లేదు కనుక కొనడానికి వీలులేదని ఆడిట్ వారు **objection** పెడతారు. నిషేధించబడని పుస్తకాలను కొనడానికి కూడ డి. ఇ. ఒ. పర్మిషన్ కావాలనడము సమంజసంగా లేదు. పంచాయితీలు స్వంతముగా లైబ్రరీలను పెట్టుకొన్నా కొన్ని యిబ్బందులు వుంటున్నాయి. విశాలాంధ్ర దిన పత్రిక ప్రభుత్వము ఆమోదించినది. అడ్వర్టైజ్‌మెంట్లు ఇస్తున్నది. అది **accepted daily**. అట్లాంటిదాన్ని యితర పత్రికలతోపాటు తెప్పించుకొంటే ఆడిట్‌లో ఆక్షేపణ తెలుపుతున్నారు. దానినిగురించి కర్నూలు రాజధానిగావున్నప్పుడు అసెంబ్లీలో విద్యాశాఖామాత్యులైన శ్రీ గోపాలరెడ్డి గారిని ప్రశ్న వేస్తే ఆ పత్రిక తెప్పించుకొనవచ్చునని అసెంబ్లీ ఫ్లోర్ మీద చెప్పారు. కాని ఇప్పుడు అప్రూవ్డు కాదని ఆక్షేపణ పెడుతున్న ఘటనలున్నవి. ఇప్పు డనేక రకాల అభ్యుదయ సాహిత్యములు వస్తున్నవి. రోజురోజుకు నూతన ప్రచురణలు వస్తున్నవి. వాటన్నిటిని తెప్పించుకోవడానికి అవకాశము లేదని చెప్పడము ప్రభుత్వ పర్మిషన్‌తో కొన్ని పుస్తకాలు మాత్రమే తెప్పించుకోవా లని చెప్పడము అసమంజసముగా నున్నది. గ్రంథాలయాలను అభివృద్ధి చేయా లని చెపుతున్నాము. లోకల్ డెవలప్‌మెంటు స్కీమ్సు క్రింద బ్లాకులలో స్కీమ్సు క్రింద గ్రాంట్లు యిస్తున్నారు. గ్రంథాలయాలకు బిల్డింగులు కట్టు కోవాలంటే గ్రాంటు యిస్తూవుండేది. కాని రెండు మూడు సంవత్సరాల **నుంచి ఆ గ్రాంటును** యివ్వడము మానివేసింది. గ్రంథాలయాలకు భవనాలను కట్టించుకోవలసివస్తే బ్లాకులనుంచి గ్రాంటులు యివ్వడానికి వీలులేదనియు, పంచాయతీలకు శాంక్షనుచేసే అర్ధ గ్రాంట్లక్రింద యివ్వడానికి వీలులేదనియు లోకల్ డెవలప్‌మెంటుక్రింద యివ్వడానికి వీలులేదనియు చెబుతున్నారు.

అందుకని, మిగతా **buildings**, లేవి **offices** కానివ్వండి, ఇతర **buildings** కానివ్వండి, ఏవైనా కట్టడానికిగాని లేకపోతే, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరుపుకోడానికిగాని, **half grants** గ్రామాభివృద్ధికిగాను

ఇస్తున్నారు, ఈ grants సహాయంతో మనం గ్రామాన్ని అభివృద్ధిచేయాలి. ప్రతి గ్రామానికి ఒక library ఉండాలి. అభ్యుదయకరమైన సాహిత్యం అంతా ఉండాలి. ప్రజలను అభివృద్ధిపరచాలి, వయోజనులందరికీ విద్య నేర్పాలి, గ్రంథాలయాలు నెలకొల్పాలి, అని ప్రభుత్వము ఎన్నో చెప్పుతున్నప్పటికి మాకాను, practical గా అనేక ఇబ్బందులు ఉంటున్నాయి. ప్రజలు స్వయం కృషి చేసినప్పటికినీ, మేము గ్రామప్రజలు సగం ఇస్తాము, ప్రభుత్వము సగము ఇవ్వండి అని అన్నప్పటికిని, ఇవ్వడానికి వీలులేదని నిషేధించడం జరుగుతూ ఉన్నది. అందుచేత ఈ grants ప్రభుత్వము ఇచ్చేటటువంటి grants మిగతా వాటికి ఇచ్చేటట్లుగానే గ్రంథాలయాల buildings కు కూడా ఇవ్వడానికి విద్యాశాఖామంత్రి కృషిచేయాలని అట్లాగే పంచాయితీలకు I G. దగ్గరనుంచి వచ్చేటటువంటి grants కూడా ఇచ్చేందుకు కృషిచేయాలని అభ్యుదయ సాహిత్యం ఏదైనాసరె నిషేధించబడినటువంటి సాహిత్యం అంతాకూడాను. అంటె అన్ని రాజకీయాలకు, అన్ని మతాలకు, ఇంకా అన్నిటికి సంబంధించి నటువంటిది, provisional గా నిషేధించబడినటువంటి పుస్తకాలు గాని. సాహిత్యం గాని తెప్పించుకోడానికి అవకాశాలు కలిగిస్తూ దానికి తగినటువంటి అవకాశాలు ఈ బిల్లులో రూపొందించాలని సూచిస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ ఎన్. వెంకయ్య (అద్దంకి): అధ్యక్షా, గ్రంథాలయోద్యమం 80 సంవత్సరాలక్రిందట ప్రారంభమై ఎన్నెన్నో విధాలుగా ప్రజల బాధ్యత తోనే, ప్రభుత్వ సహాయం లేకుండానే గ్రంథాలయాలు నడుస్తు ఉన్న పరిస్థితి దేశంలో ఇప్పటివరకు ఉన్నది. మామూలుగా elementary schools లో చదివిన తరువాత నూటికి 90 మంది తమ విద్యను విరమించుకొనడం అనేది అందరికి తెలిసిన విషయమే. దానికి అనేక కారణాలు ఉంటాయి. అయితే secondary education లేక ఇంకా ఉన్నత విద్యలు అభ్యసించే వారితోటి తాను కూర్చున్నచోటనే విజ్ఞానాన్ని సంపాదించడానికి గ్రంథాలయాలలో సర్వవిధములైన విషయాలమీద పుస్తకాలు ఉండడంతటస్థం అయితే, విజ్ఞానాన్నంతాకూడ తాను స్వయంగా ఆర్జించడానికి అవకాశం ఉంటుంది. మరి అలాంటి గ్రంథాలయాల విషయంలో మాధ్యమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు ఎక్కువ శ్రద్ధ తీసుకొని కోట్లకొలది ఖర్చుపెట్టేటటువంటి ప్రభుత్వం గ్రంథాలయాల విషయంలో ఎందుకు ఇంతవరకు తగినంత శ్రద్ధ తీసుకోకుండా ఉపేక్ష వహిస్తున్నదో అర్థం కాదు. ఈనాడు అనేక గ్రంథాలయాలు ప్రారంభింప బడి కూడాను వాటికి గ్రంథ భాండాగారములు నియమించుకోలేక అవి శ్రద్ధగా నడపబడలేకుండా ఉన్నాయి. అలాగే అనేక గ్రంథాలయాలలో half grant తో

నైనా భవనాలు నిర్మించుకొందామంటే అవకాశాలు లేకుండా ఎక్కడో ఎవరిదో దయాధర్మంమీద ఇచ్చే చిన్న చిన్న పంచలలో పెట్టవలసిన స్థితి అనేక గ్రామాలలో ఉన్నవి. గ్రంథాలయాలు పర్పరచడమే కాదు, అవి సరిగా పనిచేయని పరిస్థితులు కూడా ఉన్నవి. వీటికంటటికి డబ్బులేకపోవడం ప్రధాన విషయము. పర్యవేక్షణ చేయడానికి కొంత ఉత్సాహంగల దేశసేవకులు పూనుకొన్నప్పటికీ, తగినడబ్బు లేక అనేక గ్రంథాలయాలు తగినంతగా పనిచేయలేకుండా ఉన్నాయి. ఇవన్నీ సమగ్రంగా పనిచేయాలంటే ఈ బిల్లులో ఇచ్చే అవకాశాలు, ఆదాయాలు చాలవని నేను మనవిచేస్తున్నాను. ఇంకా హెచ్చు అవకాశాలు ఇవ్వాలి. గ్రంథ భాండాగారులుగా నూటికి నూరుపాళ్ళు జీతాలు ఇచ్చి పెట్టి పోషించలేని స్థితి దేశంలో ఉన్నది. కాబట్టి **elementary schools** ఉపాధ్యాయులకైనా **school time** కాని వేళలలో ఈ గ్రంథాలయాలలో పనిచేసేటట్లు వారిని కొంత వేతనం ఇచ్చి ఏర్పాటుచేస్తే, గ్రంథాలయాలు చక్కగా నడవడానికి అవకాశాలు ఉంటాయి. లేక కేవలం ప్రభుత్వము తామే ప్రతిచోట నిర్వహించవలెనంటే, ఎంతోడబ్బు కావలసియుంటుంది. అలాంటిఖర్చు తగ్గించుకోవలెనంటే **private** గా శ్రద్ధగా నిర్వహింపబడే గ్రంథాలయాలకు భవనాలకు **grant** వారు నిర్ణయించేటటువంటి పుస్తకాలకైనా కనీసం పూర్తి **grant** ఇవ్వడానికి ప్రయత్నంచేసినప్పుడు ఇప్పుడు ఉన్న గ్రంథాలయాలు సౌష్టవంగా నడవడానికి అవకాశం ఉంటుంది. కేవలం ప్రభుత్వం ఇచ్చటనుంచి మళ్లీ ఒక డైరెక్టరును పెట్టి, ఇంకా ఎవరెవరో ఉద్యోగులను పెట్టి పర్యవేక్షించేదానికన్నా ఇప్పుడు ఉన్న **development** ఉద్యోగులను గాని, ఇతర ఉద్యోగులను గాని ఉపయోగించడం చాలా అవసరం. ఇప్పుడు ఈ బిల్లు తీసుకువచ్చినందుకు నేను విద్యాశాఖా మంత్రిగారిని ఎంతో అభినందిస్తున్నాను. కాని గ్రంథాలయ సంఘంవారు సూచించిన సూచనలు ఇందులో ఇంకా పొందుపరచి, వీటిని ఇంకా విశాలంగా విస్తరింపచేసి, ప్రజలు వీటివల్ల తగినంత ఉపకారం పొందవలెనంటే, చాలా సవరణలు జరగవలసియుంటుంది. అందుకుగాను దీనిని **Select Committee** కి పంపించి, వారు దీనిని ప్రత్యేకంగా ఆలోచించి, సమగ్రంగా ఎక్కువ ఉపయోగకరంగా ఉండేవిధంగా ఈ బిల్లును రూపొందించడానికి అవకాశాలు కలిగించవలెనని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, మొత్తానికి 10 మంది గౌరవసభ్యులు ఈ బిల్లుమీద మాట్లాడారు. **General** గా, అందరుకూడా ఈ బిల్లు యొక్క ఉద్దేశం మంచిదిగానే చెప్పారు. వారికి తోచినటువంటి సలహాలు కూడా చెప్పారు. అయితే ఒకరిద్దరు గౌ. సభ్యులు మాత్రం దీనిని **Select Committee** కి పంపించాలని సూచించారు. ఈ సందర్భంలో ఒక విషయం

మనవిచేస్తున్నాను. ఈ బిల్లు చాలా క్రిందటే రావలసింది. ఆంధ్రప్రదేశ్ వచ్చిన వెంటనే ఈ బిల్లు ప్రవేశపెట్టి మనం సమగ్రమైనటువంటి Act చేసుకోవలసిన అవసరం ఉండినది. కాని నేను ఈ బిల్లు గురించి గ్రంథాలయ ఉద్యమానికి సంబంధించిన పెద్దలందరిని, nonofficials, officials అందరినికూడా consult చేసి ఎన్నోసార్లు దీనిని గురించి discuss చేసి చివరకు తీసుకు వచ్చినటువంటి సిగ్గు ఇది అని మనవిచేస్తున్నాను. అందులో ముఖ్యంగా గోపాలక్రిష్ణయ్యగారు చెప్పినటువంటి రంగనాథన్‌గారికికూడా consult చేశాను. వారి అభిప్రాయాలనుకూడా తీసుకొన్నాను. ఇవన్నీ తీసుకొని, వీటిలో ఎంతవరకు ఆచరణ యోగ్యమైనా అవి పొందుపరచబడి ఈ బిల్లు తయారు చేయబడింది. అయితే, ఈ బిల్లు ముఖ్యోద్దేశం, ఈ విషయంలో సమగ్రమైన బిల్లును ఒకదానిని ప్రజోపయోగార్థం తీసుకురావలెననేదే. ఎవరికి వారు, వారికి తోచినటువంటి సలహాలు చెప్పుతున్నారు. రేపు రెండవరీడింగ్‌లో వెళ్ళినప్పుడు clause by clause కొంతవరకు వారు చెప్పిన సలహాలు సబబుగా ఉన్నవో లేదో యోచిస్తాను ఇంతవరకు ప్రభుత్వం తీసుకొన్న దృక్పథము అది ప్రజలకు ఎక్కువ ఉపయోగకరంగా ఉండాలని, సమగ్రంగా ఉండాలనేదే. ఈ గ్రంథాలయోద్యమం అసలు మన national movement, back bone of the country. అది దృష్టిలో పెట్టుకొని ఈ గ్రంథాలయాలు ప్రతిగ్రామానికి రావాలని, పెద్దలు కల్లూరు సుబ్బరావుగారు చెప్పినట్లు, ఇవి సారస్వత ఆలయాలుగా పవిత్రంగా లెక్కలోకి రావలెనని ప్రజలకు ఎక్కువ ఉపయోగకరంగా ఉండాలనే ప్రభుత్వము యొక్క అభిప్రాయము. ఐతే సీతాక్షమ్మగారు చెప్పినట్లు లైబ్రరీలలో పెట్టేపుస్తకాలు ఎక్కువ ప్రజోపయోగకరంగా ఉండాలి. అందువల్ల ప్రభుత్వముగాని, పెద్దలు, కమిటీలుగాని చూచి ఆమోదించిన తరువాత పెట్టితేనే మంచిదిగాని all sorts of useless literature ఉంచితే ఉపయోగముకంటె ఎక్కువనష్టము వస్తుందని వారుకూడ మంచి సూచన చేశారు. నాగిరెడ్డిగారు చెబుతూ అభ్యుదయ రచనల పేరుతో నవ్యసాహిత్యం పేరుతో ఏమి వచ్చినప్పటికీ proscribe కాకుండా ఉన్న పుస్తకాలన్నీ కొనడానికి స్వేచ్ఛ నివ్వాలన్నారు. కేవలం వారితో నేను ఏకీభవించలేకుండ ఉన్నాను. ఈనాడు గ్రామాలు పరిశుద్ధం కావాలంటే మన ఆంధ్రజాతి అభివృద్ధి కావాలంటే మంచి పుస్తకాలు సరైన సాహిత్యము చదివితేనే అభివృద్ధి అవుతుందిగాని పనికిరాని రైల్వే చెత్త లిటరేచర్ చదివినందువల్ల అభివృద్ధికంటె నష్టము ఎక్కువ కలుగుతుందని అభిప్రాయపడుతున్నాను. అందుకొరకు పుస్తకాలనుచూచి మంచివాటిని లైబ్రరీస్‌లో పెట్టడం అవసరం. ఒకరికి మంచిగా కనిపించినవి యింకొకరికి మంచిగా కనిపించకపోవచ్చును. విద్యాప్రవీణులు మంచివి అని చెప్పిన పుస్తకాలను పెట్టడం వల్ల లైబ్రరీస్ ఎక్కువ ఉపయోగకరంగా ఉంటవి. అందువల్ల జాగ్రత్తగా

పరిశీలించి పుస్తకాలను ఎన్నుకొనుట మంచిదని అభిప్రాయ పడుతున్నాను. మొత్తంమీద యీబిల్లు సమగ్రంగా discuss చేయబడినది.

మిస్టర్ స్పీకర్ : పుస్తకాలకు టెండర్సు పిలుస్తున్నారటకదా, టెండర్సు పిలిచి lowest tender పెట్టిన వానికియిస్తే, అతనికి యిష్టమువచ్చిన పుస్తకాలు యిస్తున్నాడట. లైబ్రరీస్ అన్నిటిలో గందరగోళంగా ఉన్నదట.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : నాకు తెలియదు తమరుకూడ యిదివరకు నాదృష్టికి తేలేదు. నాకు తెలిస్తేనేగాని విచారణ చేయలేను. అది కనుక్కోవాలి.

ఇంకొకటి ముఖ్యమైన క్లాజుగురించి చెప్పారు. లైబ్రరీస్‌కు ప్రత్యేకంగా డైరెక్టరు ఉండాలన్నారు. ఆక్లాజు వచ్చినప్పుడు తప్పకుండా యోచనచేద్దాము. యోచించి సరైనపద్ధతిలో ఈబిల్లును రూపొందించాలని మీముందు పెట్టాము. అందువల్ల ఈబిల్లు మొదటిపఠనము ఆమోదించ వలసినదిగా తమముఖతః సభను కోరుతున్నాను.

*Mr. Speaker:* The question is:

"That the Andhra Pradesh Public Libraries Bill, 1959 be read a first time."

The motion was adopted.

మిస్టర్ స్పీకర్ : సెలెక్టుకమిటీ కావాలని ఋదివరకే ప్రపోజ్ చేశారు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : సెలెక్టుకమిటీ అవసరం లేదు. ఈబిల్లు experts అంతా పరిశీలన చేసినదే,

మిస్టర్ స్పీకర్ ; అదికూడా వోటింగ్‌కు పెడతాను.

*Sri Vavilala GopaLakrishnayya:* I beg to move:

"That the Andhra Pradesh Public Libraries Bill, 1959 be referred to a Select Committee."

*Mr. Speaker:* Motion moved.

(Pause)

*Mr. Speaker:* The question is:

"That the Andhra Pradesh Public Libraries Bill, 1959 be referred to a Select Committee."

The motion was negatived.

*Sri S. B. P. Pattabhi Rama Rao* : I beg to move:

"That the Andhra Pradesh Public Libraries Bill, 1959 be read a second time."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is:

"That the Andhra Pradesh Public Libraries Bill 1959 be read a second time."

The motion was adopted.

(*The House then adjourned till Nine of the Clock on Friday, the 11th December 1959*).

★